RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



05 మే 2025 సోమవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:288

# గ్రేటర్ లో అభివృద్ధి పనులను వేగంగా పూర్తిచేయాలి:

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు







**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి మే 04:** నగరంలో ఎస్.ఆర్.డి.పి ఇతర శాఖల ద్వారా చేపట్టిన పనులను ఆదివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ముందుగా చీఫ్ సెక్రెటరీ బంజారాహిల్స్ లో జివికె మాల్ వద్ద సుమారు రూ. 5 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని పరిశీలించారు.

తదనంతర దారుషిఫా వద్ద మెట్రో లైన్ అలైన్మెంట్ (ఓల్డ్ సిటీ కారిడార్) పరిశీలించారు. ఓల్డ్ కారిడార్ ఎంజిబిఎస్ బస్ స్టేషన్ నుండి చాంద్రాయణగుట్ట వరకు చేపట్టే మెట్రో లైన్ పనుల గుర్తించి మెట్రోలైన్ ఎండి ఎన్విఎస్ రెడ్డి చీఫ్ సెక్రెటరీ కి వివరించారు. భూసేకరణ పక్రియ వేగవంతంగా చేయాల్సి ఉందని వివరించారు. ఇప్పటి కి భూసేకరణ పై ప్రజలు సహకరిస్తున్నట్లు. ఏండీ తెలియజేశారు.

హుస్సేన్ ఆలమ్ లో ఉన్న ఖుర్షీద్ ఝా దేవిడి హెరిటేజ్ భవనం హెచ్ఎండిఏ నిధులతో కన్సర్వేషన్ రెస్టోరేషన్, మరమ్మత్తులు పనులను సిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిఎస్ నిర్వాహకులతో మాట్లాడుతూ... పార్కింగ్ అనువైన స్థలం ఉంది కాబట్టి హెరిటేజ్ భవనం మెయింటేనెన్స్ కోసం ఎగ్జిబిషన్ ఇతరత్ర వినూత్న ఈవెంట్స్ నిర్వహించి వచ్చిన నిధులతో హెరిటేజ్ భవనం నిర్వహణకు ఖర్చు చేసుకొనే వెసులుబాటు ఉంటుందని సూచన ఇచ్చారు. అక్కడ నుండీ ఫలక్నుమా ఆర్.ఓ.బి పనులను పరిశీలించారు. జిహెచ్ఎంసి సంబంధించిన పనులు తుది దశలో ఉన్నాయని, రైల్వే పోర్షన్ పూర్తి చేసి సర్వీస్ రోడ్డుకు 5 ఆస్తులను సేకరణ పూర్తి చేసి నెలరోజుల్లో పూర్తి చేయడానికి చర్యలు తీసుకున్నట్టు ఏంఏయుడి సెక్రెటరీ ఇలంబర్తి, జిహెచ్ఎంసి కమిషనర్ సిఎస్ కు వివరించారు. ఆగస్టు వరకు పూర్తి చేయాలని సిఎస్ ఆదేశించారు. తప్పని సరిగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావడం జరుగుతుందని, రైల్వే పోర్షన్ పనులు మొదలుపెట్టిన నేపథ్యంలో ఆగస్టు చివరి వరకు పూర్తి చేయించడం జరుగుతుందని సిఎస్ కు వారు వివరించారు.

అక్కడి నుండి ఫలక్ నూమా ఫ్లై ఓవర్ నుండి నల్గొండ ఫ్లైఓవర్ పనులను పరిశీలిస్తూ మూసి నదిపై ముసారంభాగ్ వద్ద చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం వలన ప్రజలకు జరిగే ప్రయోజనాల గురించి వివరించారు. భూసేకరణ పప్రక్రియ గురించి సిఎస్ అడుగగా ఇంకా కొన్ని ఆస్తుల్ని చేయాల్సి ఉందని అధికారులు సిఎస్ కు వివరించారు. అక్కడ నుండి వాటర్ వర్క్స్ ద్వారా చేపట్టిన ఎస్.టి.పి పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఎండి ని ఆదేశించారు.

ఈ సందర్భంగా సి ఎస్ కే రామకృష్ణ రావు మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి గారు స్పెషల్ ఫోకస్ పెట్టారని అన్నారు.సీఎం ఆదేశాల తో హైదరాబాద్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించామన్నారు

ఓల్డ్ సిటీ మెట్రో కు నిధుల కొరత లేదని ఓల్డ్ సిటీ మెట్రో కు ఆస్తుల సేకరణ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్టు సిఎస్ తెలిపారు. జిహెచ్ఎంసి ఎస్ ఆర్ డి పి ద్వారా నిర్మిస్తున్న ఫ్లైఓవర్ ఇతర మౌలిక సదుపాయాల పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ముసారం బాగ్

బ్రిడ్జి పనులను పరిశీలించనున్నారు. అట్టి పనులు పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు లేకుండా చేస్తానన్నారు. అంతే కాకుండా జలమండలి నిర్మస్తున్న %ూూ% లు అన్ని అందుబాటులో కి తెస్తామన్నారు.

హైదరాబాద్ లో నిర్వహించే మిస్ వరల్డ్ పోటీను తెలంగాణ ప్రభుత్వం ప్రతిస్టాత్మకం గా తీసుకుందన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు సిఎస్ పేర్కొన్నారు.

టూరిజం శాఖతో అన్ని శాఖలు సమన్వయం చేసుకొని మిస్ వరల్డ్ పోటీలు విజయవంతం చేస్తామన్నారు.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణ రావు వెంట, ఎంఏయుడి సెక్రెటరీ కె.ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్, మెట్రో రైల్వే ఎండి ఎన్.వి.ఎస్ రెడ్డి, వాటర్ వర్క్స్ ఎం.డి అశోక్ రెడ్డి, జిహెచ్ఎంసీ ప్రాజెక్టు మెయింటేనెన్స్ సిఈ లు భాస్కర్ రెడ్డి, రత్నాకర్, కులీ కుత్బుషా అభివృద్ధి అథారిటీ అధికారులు, చార్మినార్, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్లు వెంకన్న, రవి కిరణ్, ప్రాజెక్ట్ ఈఈ రోహిణి, బి ఎల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం.

**శాతరాజు పల్లి లో కోటి 43 లక్షలతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన.**

**వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**హాజరైన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ప్రజలకు మెరుగైన కనీస సౌకర్యాలు, వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రోజున వేములవాడ పట్టణ పరిధిలోని శాతరాజు పల్లి లో ఒక కోటి 43 లక్షల రూపాయలతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ( యు పి హెచ్ సి ) నిర్వాణానికి ప్రభుత్వ విప్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి శంకుస్థాపన చేసి, అనంతరం భూమి పూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ శాతరాజు పల్లి గ్రామం చాలా చైతన్యవంత మైన ప్రాంతమని, ఎందరో ప్రభుత్వ ఉద్యోగులను అందించిన చరిత్ర శాతరాజు పల్లి గ్రామాని కి ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు.

శాతరాజు పల్లి లో 30 పడకల ఆసుపత్రి నిర్మిస్తే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ఈ ప్రాంతం వైద్యానికి హబ్ గా ఏర్పడుతుందని వివరించారు. ఎవరు అడగకుండా ఆస్పత్రి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. సైడ్ డ్రైన్ నిర్మాణానికి 12 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని విప్ తెలిపారు.

విప్ ప్రత్యేక చొరవతోనే...

కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో హెల్త్ సెంటర్ ప్రభుత్వం మంజూరు చేసింది అని తెలిపారు. నిర్మిత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, డిసిసి కార్యదర్శి సంఘ స్వామి యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, వేములవాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బింగి మహేష్, వేములవాడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటితో విజయవంతంగా ముగిసిన టీ20 ఛాంపియన్ షిప్ క్రికెట్ టోర్నమెంట్...

**తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో...**

**క్రికెట్ ఖేలో- నషా చోడో అనే నినాదంతో...**

**నో డ్రగ్స్ - నో బెట్టింగ్స్ అంటూ...**



**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** ఎల్బీ స్టేడియంలో ఏప్రిల్ 27వ తేదీ నుండి నేటి వరకు టీ20 ఛాంపియన్ షిప్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించడం జరిగింది...

ఈ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా రాజ్యసభ ఎంపీ శ్రీ అనిల్ కుమార్ యాదవ్

బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నూతి శ్రీకాంత్ గౌడ్ హాజరై,

1) మొదటి బహుమతి క్రింద రూ, 5 లక్షల 55 వేయిల 555/-

2) రెండవ బహుమతి క్రింద రూ, 3 లక్షల 33 వేయిల 333/-

మరియు బెస్ట్ ప్లేయర్ కి ఎలక్ట్రిక్ స్కూటీ, బెస్ట్ బౌలర్ కి స్మార్ట్ టీవీ, మరియు ఇతర ప్లేయర్లకి మొదలగు బహుమతులు ఇవ్వడం జరిగింది...

ఈ సందర్భంగా జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ...

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ అనే మహమ్మారి మరియు, బెట్టింగ్ యాప్స్ బారిన నేటి యువత పడకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గట్టి ప్రయత్నం చేస్తుంది అన్నారు...

అదే స్ఫూర్తితో రాష్ట్ర యువజన కాంగ్రెస్ తరపున

నేటి యువత చెడు వ్యసనాలకు, బెట్టింగ్ లకు బానిసలు కాకుండా, యువతను మేలుకొలిపే దిశగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందన్నారు...

యువత బంగారు భవిష్యత్తుకై యువజన కాంగ్రెస్ తరపున ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడతామని తెలిపారు...



ప్రజాబలం

05 మే 2025 సోమవారం

# సర్వోత్తమం దానం

భారతీయ సనాతన సంస్కృతి సాంప్రదాయ ధర్మాలలో దానానికి చాలా గొప్పతనం ఉంది.తపస్సు, జపము, ఇతర అనుష్టానాలు చేయడం వల్ల వచ్చే ఫలితం ఒక్క ఈ దానం చేయడం వల్ల వస్తుందని పెద్దల ఉవాచ. అంతటి సత్కర్మల కన్నా దానము యొక్క విశిష్టతను మన శాస్త్రాలలో వర్ణించ బడింది. ఇంకా దానధర్మములే మోక్ష సాధనాలని ఉపనిషత్తులు ఉపదేశిస్తున్నాయి. ఉపనిషత్తుల ప్రకారము, దానము చేయుట వలన మనిషిలో ఉండే లోభత్వమనే దుర్గుణము నశించిపోతుంది. కృతయుగంలో తపస్సు, త్రేతాయుగంలో యజ్ఞం, ద్వాపరయుగంలో దానం, కలియుగంలో ధ్యానం యుగధర్మాలుగా పేర్కొన్నారు. అయితే దానం అన్ని కాలాల్లోనూ ఉత్తమమేననేది స్పష్టం. శిబి, బలి చక్రవతులు ఈ లోకంలో నిత్య స్మరణకు పాత్రులైనారు. కర్ణుడు అధర్మ పక్షపాతిగా ఉన్నా, తన శరీరంలో అంతర్భాంగా ఉన్న సహజ కవచ కుండలాలను ఇస్తే చావు తప్పదని తెలిసి, ఇంద్రుడు కొరిదే తడవుగా అర్పించిన కర్ణుడు దానకర్ణుడుగా ప్రసిద్ధుడైనాడు. శిబి చక్రవర్తి పావురం రూపంలో వచ్చిన వారు మానవమాత్రులు కాదని గ్రహించి, పరీక్షార్తుడు అయి, తన శరీరాన్ని కోసి దానం ఇచ్చిన ఉత్తముడు శిబి చక్రవర్తి. వచ్చింది మహా విష్ణవు అని తెలిసీ మూడడుగుల నేల దానం ఇవ్వడంవల్ల నాశనమవుతావని గురువు శుక్రాచార్యుడు చెప్పినా వినని సత్యసంధుడు బలిచక్రవర్తి దానగుణం సర్వకాలాలకూ ఆదర్శం. భూమికి పర్వతాలు, సముద్రాలు భారం కాదు. దానగుణం లేనివారే భారమవు తున్నారు అని పేర్కొన్నాడు శ్రీనాథుడు. దానమనేవి అవి నిత్యకర్మ కావచ్చు, లేదా నైమిత్తిక దానమో, కామ్యక దానమో, విమల దానమో అయిన కర్మ కార్యాలు కావచ్చు. అంటే ఆకలి గొన్నవారికి ఆహారమును ఇవ్వడాన్ని అన్నదానము అంటారు. అలాకాకుండా ప్రతిరోజూ చేసే అన్నదానాన్ని నిత్యాన్న దానము అంటారు. ఈ నిత్యాన్న దానాన్ని అనేక దేవస్థానాలలోను, ధార్మిక సంస్థలలోనూ చూస్తూనే ఉంటాము. ఇలాంటి అన్నదానాలకు తమ వంతు సహాయాన్ని తప్పకుండా అందించాలి. అలాగే ఇలాంటి అన్నదానాలకు తయారు చేయించే పదార్థాలను తయారు చేయించేవారు, తయారు చేసేవారు కూడా ఆ పదార్థాలను భగవంతుడికి సమర్పించే పవిత్ర నైవేద్యాలు అనే పరమ పవిత్రమైన భక్తి భావనతో అంతే పవిత్రంగా తయారు చేస్తే పుణ్యం లభిస్తుంది. దానం అనే పవిత్ర కార్యాన్ని మొక్కుబడిగా చేయడం కూడా పాపమే.నైమిత్తిక దానమంటే ప్రత్యేక దినాలలో చేసే దానాలు. గ్రహణాలు, సంక్రమణాల వంటి రోజుల్లో చేసేవి. చాలా మంది తమ పుట్టినరోజు నాడో, పెళ్ళిరోజు నాడో, ఇతర ప్రత్యేకమైన దినాలలోనో చేస్తుంటారు. ఉగ్రరథ, భీమరథ శాంతులలో భాగంగా కూడా ఈ దానాలు చేస్తారు. ఎవరైనా మరణిస్తే, వారి కర్మలు అయ్యాక, పదవ రోజున దశ దానాలు చేస్తారు. ఇవన్నీ నైమిత్తికమైన దానాలు అనబడతాయి.కామ్యక దానాలంటే, ఏదైనా తమ కోరిక తీరడం కోసమో, లేక తనవారి, ఊరి వారందరి క్షేమం కోసమో చేసే పూజలు లేదా యజ్ఞ యాగాదులలో భాగముగా చేసే దానాలనే కామ్యక దానాలంటారు. అందులో బంగారము, వెండి గోవులను దానంగా ఇస్తారు.నాలుగోది, యతులు, గురువులకు, సన్యాసులకు ఇచ్చే దానములు విమల దానములు. దాతకు యే కోరికా, అవసరమూ ఉండవచ్చు, ఉండక పోనూవచ్చు. వీటిని భయంతో కాకుండా కేవలము భక్తితోనో, దైవ చింతతోనో చెయ్యాలి. ఈ దానాలు అన్నీ కూడా, మూడో కంటికి తెలియకుండా, తమ గొప్పకోసమో, ఇతరుల మెప్పు కోసమో కాకుండా చేసినపుడే, ఫలితాలు సఫలవంతము అవుతాయి. ఈ మధ్య మనం ఎక్కువగా చూస్తున్నవి రెండు రకాలు... ప్రతిష్టాత్మక దానాలు, ప్రేరక దానాలు. ఎదుటి వారు ఎంత ఇచ్చారు అని తెలుసుకొని, తన పేరు ప్రఖ్యాతులు, ప్రతిష్టలు పెంచు కోవడం, తద్వారా ప్రచారం కోసం వారు ఇచ్చిన దానికంటే తాను ఎక్కువ దానం చేయడాన్నే ప్రతిష్టాత్మక దానాలు అంటారు. నేను దానం చేస్తున్నాను, నేను చేసే ఈ దానాన్ని పదిమందికి తెలిసే విధంగా బోర్డులు పెట్టించండి. ప్రచారం చేయండి. అది చూసి ఇతరులు కూడా దానం చేస్తారు అని అంటూ దానం చేసేవారి దానాన్ని ప్రేరక దానాలు అంటారు. నిజానికి దాన ధర్మాలు ఆచరించడానికి పూర్వం కొన్ని నియమాలు, కట్టుబాట్లూ ఏర్పరచారు. దానము చేసే దాత, తనకు ఏ విధమైన నివారింపలేని రోగాలు లేనప్పుడు, పాప సంచితుడు కానపుడు, పాతకాలు చుట్టుకొని లేనపుడు, తాను అనేక పుణ్యాలు చేసి, సద్గుణ సంపన్నుడై ఉన్నపుడు, ధనాన్ని నీతి, న్యాయ, ధర్మ మార్గములలో సంపాదించి నప్పుడు మాత్రమే దానము చేయుటకు అర్హుడు. దానము మీద శ్రద్ధ, భక్తి కలిగి ఉండటము, దానమనేది పుణ్య కార్యము అనే ఉద్దేశము కలిగి ఉండి దానం చేయుట ముఖ్యము. అంతే కాదు, గ్రహీత కూడా ఆ దానమును స్వీకరించుటకు అర్హుడై ఉండాలి. గ్రహీత చెడు అలవాట్లు, చెడు శీలము కలిగి ఉండరాదు.అయితే తాము ఇచ్చే వస్తువులు, పదార్థములు ఉపయోగ యోగ్యములుగా ఉండాలి. పాచిపోయిన, నిరుపయోగ వస్తువులు, పాడైపోయిన పదార్థాలు, పాలివ్వక వట్టిపోయిన ఆవులు, ఇతర లోహములను కలిపిన మిశ్రమ బంగారము వంటివి దానంగా ఇవ్వరాదు. తనకు చెందని వస్తువులు పదార్థములను ఎన్నటికీ దానము చేయరాదు, తాము స్వీకరించేవి అటువంటివే అని తెలిస్తే, తీసుకొనే వారు కూడా వాటిని తీసుకోరాదు. ఇవి రెండూ పాపమే. దాత, గ్రహీత కూడా, అక్రమ మార్గాల ద్వారా సంపాదించిన ధనమును దానములో విసర్జించాలి. అట్టి వాటిని ఇవ్వరాదు, తీసుకొనరాదు. అలాచేస్తే జీవితంలో విపరీత పరిణామాలు కలుగుతాయి. ఒక గృహస్తు, తన శక్తికి మించిన దానాలు ఎన్నటికీ చేయరాదు. గురువులు పుణ్యము వస్తుందని చెప్పారు కదా అని అప్పులు చేసి దానములు ఇవ్వరాదు. తాను ఇచ్చే దానము వలన తన కుటుంబ సభ్యులు కష్టాలను, నష్టాలను అనుభవించరాదు. సాధారణంగా, గృహస్తులు తమ ఆదాయములో కనీసము పది శాతము వరకూ దానంగా ఇవ్వవచ్చు. అంటే కనీసము పదిశాతం మాత్రమే అనికాదు. తమ స్తోమతను బట్టి కూడా దానం చెయ్యవచ్చు. ఎదుటి వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని దానం చేయాలి. ఇతరుల నుండీ అరువు తెచ్చుకున్నవీ, ఇతరులు తమవద్ద రక్షణకోసము ఉంచినవీ దానాలు ఇవ్వరాదు. ఇక గ్రహీతలు కూడా, స్వధర్మానికి సంబంధించని వాటిని దానాలుగా స్వీకరించరాదు. దానం ఇస్తానని వాగ్దానం చేసి ఇవ్వక పోవడం, ఒకసారి దానము ఇచ్చిన తరువాత దాని గురించి ప్రశ్నించడం లేదా తిరిగి వెనుకకు తీసుకోవడం వల్ల పాపానికి లోనౌతారు. దానము ఇస్తానని మాట ఇచ్చిఉంటే, ఆమాట తిరిగి తీసుకోరాదు. తప్పకుండా దానము ఇచ్చే తీరవలెను. సాకులు చెప్పి తిప్పుకొని తిరగడం కూడా పాపమే. దానములు అన్నిటిలోకి గోదానము, సువర్ణ దానము, తులాపురుష దానములు గొప్పవిగా చెపుతారు. కానీ వాటికన్నా జ్ఞానదానము, విద్యాదానము, ధర్మమునకు సంబంధించిన విషయ దానము చేయండం అతిగొప్పవని శాస్త్రాలు చెబుతున్నాయి.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తిష్టవేసిన ఒప్పంద ఉద్యోగిపైన సమగ్ర విచారణ చేపట్టాలి: గలిబే విశాల్

## ఇప్పటివరకు 8మంది రిజిస్ట్రార్లు మారినా ఒకేచోట 19 ఏళ్లుగా ఉద్యోగం

## లక్షలాది రూపాయలు అర్జిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగి



హైదరాబాద్ : నిరుపేద బాధితుల అసమర్థతను ఆసరాగా చేసుకుంటూ కాంట్రాక్ట్ ఉద్యోగి అన్నీ తానై వ్యవహరిస్తూ రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్లు, అసిస్టెంట్అజిస్ట్రార్లకు మామూళ్లు అప్పగిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్న ఆ ఉద్యోగిపైన ఏసీబీ విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని, సురక్ష యోజన వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు గలిబే విశాల్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం గోషామహల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గలిబే, విశాల్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లా (ప్రస్తుత మెదక్ జిల్లా) రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగి లక్ష్మణ్ అలియాస్ లక్ష్మీనారాయణ గత 19 సంవత్సరాలుగా జిల్లా రిజిస్ట్రార్కు పీఏగా కొనసాగుతూ అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆయన ఆరోపించారు. దాదాపు 8 మంది రిజిస్ట్రార్ లు బదిలీపై వెళ్లారు కానీ ఇప్పటివరకు లక్ష్మణ్ను బదిలీ చేయలేదన్నారు. దీనికి కారణం అతను అన్ని జిల్లా రిజిస్ట్రార్లకు తానే కలెక్షన్ ఏజెంట్, అనధికారిక జిల్లా రిజిస్ట్రార్ హోదా నిర్వహిస్తున్నాడని ఆరోపించారు. ఈ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఎవరు సెలవు పెట్టినా, ఎవరికీ డిప్యూటేషన్ వేయాలన్నా, ఎవరికి బదిలీ కావాలన్నా లక్ష్మణ్ డీల్ చేయాల్సిందే. లేకపోతే ఆ పని జరగదన్నారు. ఇతనికి ఇంత చొరవ ఇవ్వడానికి ప్రధాన కారణం ఏమిటో అర్థం కావడం లేదని కిందిస్థాయి ఉద్యోగులు మాట్లాడుకుంటున్నారని తెలి పారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పనిచేసే సబ్ రిజిస్ట్రార్ల నుంచి ఆఫీస్ సబార్డినేట్ వరకు ఎవరికి ఏ పనిఅయినా లక్ష్మణ్ను సంప్రదిస్తేనే తర్వాత జిల్లా రిజిస్ట్రార్లు స్పందిస్తారన్నారు. ఈ రిజిస్ట్రార్లో పనిచేసూ ప్రతిరోజు రూ.30 వేల నుంచి 40వేల వరకు అక్రమార్జనకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ముఖ్యంగా ఒక ఫర్మ్ రిజిస్ట్రేషన్ లేదా రెన్యువల్ అయి కావాలంటే వారి వద్ద నుంచి రూ.5వేల నుంచి రూ.10వేల వరకు ఆయనకు డబ్బులు ముట్టజెప్పాల్సిందే.ముఖ్యంగా సొసైటీ రిజిస్ట్రేషన్ రెన్యువల్కు రూ.2వేలు వసూలు చేసు బిబిన్నారన్నారు. ఇతని ఆగడాలకు ప్రస్తుత ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన ఓ డీఐజీ స్థాయి అధికారి అండదండలతో విచ్చలవిడిగా సంపాదించుకుంటున్నాడని ఆయన ఆరోపించారు. లక్ష్మణపై గతంలో పలు ఫిర్యాదులు వచ్చినా రిజిస్ట్రార్ దానిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు. ఇతను గత 20 సంవత్సరాలుగా రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఎంత డబ్బులు సంపాదించాడనే విషయంపై ఏసీబీ ఆరా తీస్తే అతని ఆస్తుల వివరాలు బయటికి వస్తాయని గలిబె విశాల్ తెలిపారు. ఈ విషయంలో రాష్ట్ర మంత్రి, సంబంధిత ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించేం దుకు గాను ఏసీబీ విచారణ చేపడితే నిజాలు వెలుగుచూస్తాయన్నారు. ఈ దర్యాప్తు పూర్తిగా పారదర్శకంగా జరగాలని విశాల్ డిమాండ్ చేశారు.

# కవిత కొత్త రాగం తీసుకున్నది.. తెలంగాణ ప్రజల్ని మోసం చేయడానికి

## జగ్గారెడ్డి. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**అధికారం పోయాక చాలా పెద్ద మాటలు మాట్లాడుతుంది

అధికారంలో ఉండగా గుర్తుకు రాని మాటలు ఇప్పుడు మాట్లాడుతుంది

. మీ నాయన సీఎం గా ఉన్నప్పుడు సామాజిక తెలంగాణ గుర్తుకు రాలేదా

అధికారం పోయాక ఇప్పుడు గుర్తుకు వచ్చిందా..?

ఇప్పటికే తెలంగాణ లో రాహుల్ గాంధీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో..సామాజిక ప్రజా పరిపాలన కొనసాగుతుంది.

. స్వేచ్ఛగా గొంతు విప్పి మాట్లాడే స్వేచ్ఛ కాంగ్రెస్ ఇచ్చింది

ఆ స్వేచ్ఛ లోనే నీ గొంతు కూడా మాట్లాడుతుంది

. కొత్త కొత్త రాగాలు ఎంచుకుని ..నటించడం కవిత మీ కుటుంబానికి సాధ్యం

మీ నాయనది నటన పాలన...కాంగ్రెస్ ది ప్రజా పాలన

ఇందిరా పార్క్ లో కూర్చొని మాట్లాడుతున్నారు

అంటే అది కాంగ్రెస్ ఇచ్చిన స్వేచ్ఛ నే

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే స్వేచ్ఛ కోరుకున్నారు తెలంగాణ ప్రజలు

అందుకే కాంగ్రెస్ స్వేచ్ఛ ఇచ్చింది

ఇందిరా పార్క్ కాదు...జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ముందు కూడా ధర్నా చేసే స్వేచ్ఛ ఇచ్చింది

ప్రజలు కోరుకున్న స్వేచ్ఛ ఇచ్చినం

ప్రజా పాలన కోరుకున్నారు.. అదీ ఇచ్చాం

సామాజిక తెలంగాణ కోరుకుంది... రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు కుల గణన చేసింది ప్రభుత్వం

బీఆర్ఎస్ పాలన యాక్టింగ్.. కాంగ్రెస్ పాలన రియాల్టీ లో ఉంది

బీఆర్ఎస్ పాలనకీ..కాంగ్రెస్ పాలనకు తేడా ఉంది

కొత్త సిలబస్ తో మోసానికి ప్రణాళిక లెక్క కవిత ప్లాన్ కనపడింది

తెలంగాణ ప్రజలు %ఎతీం% నీ నమ్మే పరిస్థితిలో లేరు

సీఎం రేవంత్..పదేళ్లు పరిపాలన ఇస్తారు అని అన్నట్టు ప్రజలు ఇస్తారు

కాంగ్రెస్ కార్యకర్తలకు విశ్వాసం ఉంది

స్వేచ్ఛ ఉండాలంటే కాంగ్రెస్ ఉండాలి అని అనుకుంటారు

బీఆర్ఎస్ నీ అధికారంలోకి తెచ్చుకుని బందీ గా ఉండాలని కోరుకోరు

కాంగ్రెస్ నీ ప్రజలు నమ్మారు..నమ్ముతూనే ఉంటారు

కవిత చెప్పకనే చెప్పింది..పదేళ్లు మా నాయన సామాజిక తెలంగాణ పట్టించుకోలేదు అని ఒప్పుకుంది

కవిత మనసులో మాటలు ఆమెకు తెలియకుండానే బయటకు వచ్చాయి

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దంత వైద్య సేవలు

## జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమా గౌరీ



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 4:**మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన "అధునాతన దంత సంరక్షణ విభాగం" ఈ రోజు ఒక ముందడుగు వేసింది.

డెంటల్ సర్జన్ డాక్టర్ పి. వినోద్ గారు మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పిఎచ్సిలలో) ఒక రోగికి పై భాగంలోని మొదటి మోలార్ దంతానికి రూట్ కెనాల్ చికిత్స ను విజయవంతంగా నిర్వహించారు, ఇది ప్రభుత్వ రంగంలో ప్రాథమిక స్థాయిలో జరిగిన రూట్ కెనాల్ చికిత్సలలో మొట్టమొదటిదిగా గుర్తించబడుతోంది.ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమా గౌరీ మాట్లాడుతూ, "ప్రభుత్వ రంగంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇటువంటి అధునాతన దంత చికిత్స సేవలు ప్రారంభం కావడం మాకు గర్వకారణం.

మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలు ఈ ఉచిత దంత చికిత్స సేవలను ప్రతిరోజూ వినియోగించుకోవచ్చు," అని తెలిపారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా, డాక్టర్ పి. వినోద్ గారి ఆధ్వర్యంలో మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ దంత చికిత్స సేవలు ఉచితంగా అందించబడుతున్నాయి. ఇందులో నోటి పరీక్ష,

పిట్ అండ్ ఫిషర్ సీలెంట్స్ వంటి నివారణ చర్యలు ఉన్నాయి. అలాగే, దంతాలలో పూత తొలగించి పూరణ (ఫిల్లింగ్), రూట్ కెనాల్ చికిత్స, తాత్కాలిక పూరణలు, అవసరమైతే క్రౌన్ల అమరిక వంటి పునరుద్ధరణ చికిత్సలు కూడా అందుబాటులో ఉన్నాయి.

దంతాలు కోల్పోయినవారికి పూర్తి డెంచర్లు లేదా పాక్షిక డెంచర్లు అమర్చడం, పాడైన దంతాలను తొలగించడం, పిల్లల దంత సంరక్షణ (పాల దంతాల ఎక్స్ట్రాక్షన్, ఫ్లోరైడ్ చికిత్స మొదలైనవి) వంటి సేవలు కూడా అందిస్తున్నారు. అంతేకాకుండా, గొంతు వ్యాధులు (జింజివైటిస్, పీరియోడోంటైటిస్) కు సంబంధించిన చికిత్సలు, అత్యవసర దంత చికిత్సలు (ఇన్ఫెక్షన్లు, గాయాలు) విరిగిన దవడలకి శస్త్రచికిత్స ద్వారా ప్లేట్లు అమర్చుటం మరియు గడ్డలు తొలగించటం

జరుగుతోంది ఈ అధునాతన సేవలు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అందుబాటులో ఉన్నాయి.ప్రజలందరూ ఈ ఉచిత దంత చికిత్స సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

# చరిత్రకు సమగ్ర నిఘంటువు అక్కిరాజు

ఆధునిక తెలుగు సాహిత్యంలో కథ, నవల, వ్యాసం అలా.. వివిధ ప్రక్రియలలో తమదైన శైలిలో విశిష్టస్థానాన్ని పొందిన రచనా దురందరులు అక్కిరాజు రమాపతిరావు. ఆంధ్రదేశ చరిత్రకకు ఆయన ఒక పరిపూర్ణ నిఘంటువు. ఆయన చేసిన సారస్వత కృషి బహుముఖీన మైనది. గొప్ప రచయిత, కవి, పరిశోధనకర్త, ఎన్నో ప్రక్రియల్లో రచనలని ఆవిష్కరించిన సాహితీవేత్త. మంజుశ్రీ పేరుతో సుపరిచితులైన అక్కిరాజు రమాపతిరావు తెలుగులో ఒక గొప్ప రచయిత. మొదట్లో సృజనాత్మక రచనలు కొన్ని చేసినా, క్రమేపీ పరిశోధనా రచనలు, జీవిత చరిత్రలు, సంపాదక వ్యాసాలు, సాహితీ విమర్శ మొదలైన ప్రక్రియలలో – దరిదాపుగా 60 పుస్తకాలవరకూ రచించారు. డా. రమాపతిరావు గుంటూరు జిల్లాలోని వేమవరంలో 1936 మే నెల 4వ తేదీన పండితవంశజులైన అక్కిరాజు రామయ్య, అన్నపూర్ణ లకు జన్మించారు. ఉన్నత పాఠశాల చదువులు నరసరావు పేటలో పూర్తిచేసి ఎస్. ఎస్. ఎన్. కళా శాలలో బి.ఏ వరకు చదివారు. 1964 లోనే “వీరేశలింగం పంతులు – సమగ్ర పరిశీలన” థీసిస్ కోసం ఉస్మానియా విశ్వవిద్యాలయం వీరికి డాక్టరేట్ పట్టా ఇచ్చింది. ఆయన మొట్టమొదటి రచనే గొప్ప పరిశోధనా గ్రంథం అయ్యింది. రమాపతిరావు హైదరాబాదు న్యూసైన్సు కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా, తెలుగు అకాడమీలో పరిశోధనాకారిగా, ఉపసంచాలకులుగా పనిచేశారు. 34 సంవత్సరాలు పనిచేసి 1994లో పదవీ విరమణ పొందారు. 2008 నించీ 2012 దాకా 5 సంవత్సరాలు సాహిత్య అకాడెమీ తెలుగు సమన్వయ కర్తగా పని చేశారు. నేషనల్ బుక్ ట్రస్టు కార్యనిర్వాహక మండలి సభ్యులుగా ఉన్నారు. ఎనభై ఏళ్ల పైబడిన జీవితంలో రెండు వందల పైచిలుకు చిన్న, పెద్ద గ్రంథాలు రచించారు. ఆంధ్రదేశ సాంస్కృతిక పునరుజ్జీవనానికి దోహదం చేసిన కవుల, చరిత్ర కారుల, సాంఘిక సంస్కర్తల, భాషావేత్తల జీవిత విశేషాలు తెలుసుకోవాలన్నా, ఆంధ్రదేశ సాంస్కృతిక పునరుజ్జీవన సమగ్ర స్వరూపాన్ని దర్శించాలన్నా అక్కిరాజు రమాపతిరావు గ్రంథాలు సమగ్ర సమాచారాన్ని అందిస్థాయి. కందుకూరి వీరేశలింగం సారస్వతాన్ని పరిశీలించిన వారిలో ప్రథములు రమాపతిరావు. ఆయన రచించిన 'సారస్వత ప్రబంధం 'దేశ, విదేశ విద్వాంసుల ప్రశంసలు పొందింది. ఆయన రచనలు సారస్వత, ఆధ్యాత్మిక రచనలు. జారుడు మెట్లు, ఋణాను బంధం ... మొదలైన పది నవలలు, మైథిలి, మంచు కురిసిన రాత్రి ... మొదలైన ఆరు కథా సంపుటాలు రచించారు. పాల్కురికి సోమనాథుడి పండితారాధ్య చరిత్ర లోని దీక్ష, పురాతన ప్రకరణాలను 2003 సంవత్సరంలో తెలుగు వచనంలోకి అనువదించారు. ప్రముఖ సాహిత్య సామాజిక వార పత్రిక– 'తెలుగు స్వతంత్ర' లో 1953లో మొదలై, సుమారు 65 ఏళ్ల సాహిత్య కృషిలో వివిధ దైనిక, వార,మాస పత్రికల్లో నాలుగు వేల పైచిలుకు ప్రచురింపబడ్డాయి.. వ్యావహారిక భాషా వికాసం – చరిత్ర” అనే పరిశోధవా గ్రంథానికి 1971లో ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి లభించింది. వివిధ ప్రక్రియలకు సంబంధించి 140 (నూట నలభై) గ్రంథాలు వీరివి ప్రచురితమయ్యాయి. ప్రతిభా మూర్తులు' అనే పేరుతో 150 మంది తెలుగు సాహిత్య సామాజిక మూర్తులను చిత్రించారు. 200 పైగా రేడియో కార్యక్రమాలు చేశారు. వీరి రెండు నవలలు ఆకాశవాణి విజయవాడ, హైదరాబాదు, చెన్నై కేంద్రాలనుంచి ధారావాహికంగా ప్రసారమయ్యాయి. అక్కిరాజు సాహిత్యంలో చేసిన అవిరళ కృషిని గుర్తించి ఎన్నో సంస్థలు అవార్డు లిచ్చి సత్కరించాయి. కలకత్తాలోని భారతీయ భాషా పరిషత్తువారి సమగ్ర రచనా పురస్కారం, అమెరికా వంగూరి ఫౌండేషన్ వారి పురస్కారాలు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి అవార్డ్, తెలుగు విశ్వవిద్యాలయం ఇచ్చిన మూడు పురస్కారాలు (మూడుసార్లు) వంటివి పేర్కొనదగినవి.

# అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తత ఏదీ?

అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్ని ప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవి కాలంలో ఎక్కువగా జరుగుతాయి. ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవిస్తుంది. పాదచారులు, గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏటా ఏప్రిల్ మూడవ వారంలో వారం రోజులపాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. జనం రద్దీగా ఉండే ప్రాంతాలు, ఆస్పత్రులు, కంపెనీల్లో అవగాహన కార్యక్రమాలు చేపడతారు. ఆర్టీసీ బస్టాండ్లు, పెట్రోల్ బంకులు, మార్టు, అపార్ట్మెంట్లు, పాఠశాలలు, ఫ్యాక్టరీల, గ్యాస్ సరఫరా కేంద్రాల వద్ద డెమో నిర్వహిస్తారు. అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తారు. అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వానలు, వరదలు, భూకంపాలు... ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబరుకు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలు అందిస్తారు. అగ్ని ప్రమాదం సమయంలో ప్రతి క్షణం విలువైనది. వీలైనంత మేరకు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించ గలిగితే, ఎక్కువ నష్టం కలుగకుండా నివారించ వచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు ఫోన్ చేసి వివరాలను తెలియచేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి. విద్యుదాఘాతం, ఎండ వేడిమి ప్రమాదాలకు కారణాలవుతున్నా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే బీభత్సాలను పక్కన పెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండా కాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్దపెద్ద అగ్నిప్రమాదాలు జరిగే ఆస్కారముంది. ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్ట వచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు కంగారు, అయోమయానికి గురికాకుండ ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు. ఆసుపత్రులు, హెూటళ్ళు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టు ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీ స్థలం ఉండాలి. భవనాలు చుట్టూ, ముందు భాగంలో గాలి వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాలు ముందు పెద్ద సైజ్ హెూర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమర్చుకోవాలి. నీళ్ళు తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చాలి. భవనాలకు ఒకే స్టెయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించటానికి మరో స్టెయిర్‌కేస్ సమకూర్చు కోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యా సంస్థలు, ఫ్యాక్టరీలు, ఆసుపత్రులు, సినిమా హాళ్లు తదితర వాటిల్లో కచ్చితంగా అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. ఇళ్లల్లో వంట గ్యాస్‌కనెక్షన్లు, వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి. స్టౌ మండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్న పొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయో గించాలి. అగ్గిపెట్టెలు, లైటర్లు, కిరోసిన దీపాలను దూరంగా ఉంచాలి. కాగితం వంటి మండే పదార్థం , వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజి సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలో నిల్వ చేయ బడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. ప్రధానంగా దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చడం వల్ల సామాన్యంగా అగ్ని ప్రమాదాలు జరుగుతాయి. వీటి పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలి. అగ్ని ప్రమాదం సంభించినపుడు ఇంటి తలుపులు మూసి పొరుగు వారిని పిలవాలి. ప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచారమందించాలి. అగ్ని ప్రమాదం జరిగినపుడు కంగారు పడక, జాగ్రత్తగా వ్యవహరించాలి. దుస్తులకు నిప్పంటుకున్నప్పుడు పరుగెత్తడానికి ప్రయత్నించక, నేలమీద పడుకుని దుప్పటి లేదా రగ్గు శరీరం మొత్తం చుట్టుకుని పొర్లటం వల్ల మంటలను అర్పు కోవాలి. ఒళ్లు కాలి గాయమైతే వదులుగా ఉండే దుస్తులను ధరించి వైద్యుడి దగ్గరకెళ్లి చికిత్స చేయించుకోవాలి.

# మానవ హక్కులకు ట్రంప్ విఘాతం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేపట్టిన సుంకాల ఆంక్షలు ఒక వంక అంతర్జాతీయంగా అస్థిరమైన ఆర్థిక వ్యవస్థకు దారితీస్తుండగా, మరోవంక ఆయన సాగిస్తున్న హక్కుల వ్యతిరేక ప్రచారం మానవ హక్కులు తుడిచిపెట్టుకుపోయేందుకు దారితీస్తున్నట్లు, బిలియన్ల మంది ప్రజలను ప్రమాదంలోకి నెట్టివేస్తున్నట్లు మానవ హక్కుల సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ 'ట్రంప్ ప్రభావం' 2024 అంతటా ఇతర ప్రపంచ నాయకులు చేసిన నష్టాన్ని మరింత పెంచిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తన వార్షిక నివేదిక 'ది స్టేట్ ఆఫ్ ది వరల్డ్ హ్యూమన్ రైట్స్'ను విడుదల చేస్తూ హెచ్చరించింది. అందరికీ సార్వత్రిక మానవ హక్కులను నిర్మించడానికి దశాబ్దాలుగా చేస్తున్న కృషిని హరించే విధంగా నిరంకుశ పద్ధతులు, కార్పొరేట్ దురాశల కలయికతో కూడిన క్రూరమైన కొత్త యుగంలోకి మానవాళి మునిగిపోవడాన్ని వేగవంతం చేసిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ 150 దేశాలలో పరిస్థితిని అంచనా వేసింది. 'తన రెండవ పదవీకాలంలో వందరోజులు గడిచిన తర్వాత, అధ్యక్షుడు ట్రంప్ సార్వత్రిక మానవ హక్కుల పట్ల పూర్తి ధిక్కారాన్ని మాత్రమే ప్రదర్శించారు. మన ప్రపంచాన్ని సురక్షితమైన, న్యాయమైన ప్రపంచంగా మార్చడానికి రూపొందించిన కీలకమైన అమెరికా, అంతర్జాతీయ సంస్థలు, చొరవలను ఆయన ప్రభుత్వం వేగంగా, ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుంది. బహుపాక్షికత, జాతి, లింగ న్యాయం, ప్రపంచ ఆరోగ్యం, ప్రాణాలను కాపాడే వాతావరణ చర్య అనే భావనలపై ఆయన చేసిన పూర్తి దాడి ఆ సూత్రాలు, సంస్థలు ఇప్పటికే ఎదుర్కొన్న గణనీయమైన నష్టాన్ని మరింత తీవ్రతరం చేస్తోంది' అని ఆమ్నెస్టీ సెక్రటరీ జనరల్ ఆగ్నెస్ కల్లామర్డ్ తెలిపారు. 2024లో ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ డాక్యుమెంట్ చేసిన భావప్రకటనా స్వేచ్ఛ, సంఘం– శాంతియుత సమావేశాలను లక్ష్యంగా చేసుకుని నిరంకుశ చట్టాలు, విధానాలు, ఆచరణల విస్తరణ మానవ హక్కులపై ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకతకు కేంద్రంగా ఉంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు జవాబుదారీతనం నుండి తప్పించుకోవడానికి, తమ అధికారాన్ని పెంచుకోవడానికి, మీడియా సంస్థలను నిషేధించడం ద్వారా, ఎన్‌జిఒలు, రాజకీయ పార్టీలను రద్దు చేయడం లేదా సస్పెండ్ చేయడం ద్వారా, 'ఉగ్రవాదం' అనే నిరాధారమైన ఆరోపణలపై విమర్శకులను జైలులో పెట్టడం ద్వారా, మానవ హక్కుల పరిరక్షకులు, వాతావరణ కార్యకర్తలు, గాజా సంఘీభావ నిరసనకారులు, ఇతర అసమ్మతివాదులను నేరస్థులుగా చేయడం ద్వారా భయాన్ని కలిగించడానికి ప్రయత్నిస్తున్నాయి. అనేక దేశాలలో భద్రతా దళాలు పౌర అవిధేయతను అణిచివేసేందుకు సామూహిక ఏకపక్ష అరెస్టులు, బలవంతపు అదృశ్యాలు, తరచుగా ప్రాణాంతకమైన బలప్రయోగాన్ని ఉపయోగిస్తున్నాయి. బంగ్లాదేశ్ అధికారులు విద్యార్థుల నిరసనలపై 'కనిపించినప్పుడు కాల్పులు' ఆదేశాలు జారీ చేయడంతో దాదాపు 1,000 మంది మరణించారు. మొజాంబిక్‌లో భద్రతా దళాలు వివాదాస్పద ఎన్నికల తర్వాత సంవత్సరాలలో నిరసనలపై అత్యంత దారుణమైన అణచివేతను ప్రారంభించడంతో కనీసం 277 మంది మరణించారు. టర్కి నిరసనలపై పూర్తి నిషేధాలు విధించింది. శాంతియుత ప్రదర్శనకారులపై చట్టవిరుద్ధమైన, విచక్షణారహితమైన బలప్రయోగం కొనసాగిస్తోంది. అయితే, అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ కొన్ని మానవ హక్కులను నిలిపివేసి, యుద్ధ చట్టాన్ని ప్రకటించినప్పుడు దక్షిణ కొరియాలో ప్రజాశక్తి ప్రబలంగా ఎదురు తిరిగి ఆయనను పదవి నుండి తొలగించారు. భారీ ప్రజా నిరసనల తర్వాత ఆ చర్యలను రద్దు చేసుకోవాల్సి వచ్చింది.

ఘర్షణలు పెరిగేకొద్దీ ప్రభుత్వ దళాలు, సాయుధ సమూహాలు ధైర్యంగా యుద్ధ నేరాలకు పాల్పడుతున్నాయి. అంతర్జాతీయ మానవతా చట్టం, ఇతర తీవ్రమైన ఉల్లంఘనలకు పాల్పడుతూ ఉండడంతో లక్షలాది మంది ప్రజల జీవితాలను ఛిద్రం చేస్తున్నాయి. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ చేసిన మారణహోమాన్ని ఒక మైలురాయి నివేదికలో నమోదు చేసింది. వెస్ట్‌బ్యాంక్‌లో దాని వర్ణవివక్ష, చట్టవిరుద్ధమైన ఆక్రమణ వ్యవస్థ మరింత హింసాత్మకంగా మారింది. రష్యా 2024లో అంతకు ముందు సంవత్సరం కంటే ఎక్కువ మంది ఉక్రేనియన్ పౌరులను చంపింది. పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం కొనసాగించింది. నిర్బంధించిన వారిని హింసకు, బలవంతపు అదృశ్యానికి గురిచేసింది. సూడాన్ ప్రభుత్వ రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మహిళలు, బాలికలపై విస్తృతమైన లైంగిక హింసను ప్రయోగించాయి. ఇవి యుద్ధ నేరాలు, మానవాళికి వ్యతిరేకంగా జరిగే నేరాలకు సమానం. సూడాన్‌లో రెండు సంవత్సరాల అంతర్యుద్ధం కారణంగా మరెక్కడా లేని విధంగా అంతర్గతం గా స్థానభ్రంశం చెందిన వారి సంఖ్య 11 మిలియన్లకు పెరిగింది. అయినప్పటికీ, ఆ వివాదం దాదాపు మొత్తం ప్రపంచ ఉదాసీనతకు దారితీసింది. రోహింగ్యాలు మయన్మార్‌లో జాత్యహంకార దాడులను ఎదుర్కొంటూనే ఉన్నారు. దీనివల్ల చాలా మంది రాఖైన్ రాష్ట్రంలోని తమ ఇళ్లనుండి పారిపోయారు. ట్రంప్ పరిపాలన భారీ విదేశీ సహాయ కోతలు విధించడం పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. పొరుగున ఉన్న థాయిలాండ్‌లోని శరణార్థి శిబిరాల్లోని ఆసుపత్రులను మూసివేయడం, పారిపోతున్న మానవ హక్కుల పరిరక్షకులను బహిష్కరణకు గురిచేయడం, సంఘర్షణ నుండి బయటపడటానికి ప్రజలకు సహాయపడే కార్యక్రమాలను ప్రమాదంలో పడేసేలా చేసింది. పారిస్ ఒప్పందాన్ని విరమించుకోవాలన్న అధ్యక్షుడు ట్రంప్ నిర్లక్ష్య నిర్ణయం, ఆయన 'డ్రిల్, బేబీ డ్రిల్' అనే పల్లవి ఈ వైఫల్యాలను మరింత పెంచాయి. 2024 రికార్డు స్థాయిలో అత్యంత వేడిగా ఉన్న సంవత్సరం. పారిశ్రామిక పూర్వ స్థాయిల కంటే 1.5 ఒసి దాటిన మొదటి సంవత్సరం. దక్షిణాసియా, యూరప్‌ను సర్వనాశనం చేసిన వరదలు, దక్షిణాఫ్రికాను ధ్వంసం చేసిన కరువులు, అమెజాన్ వర్షారణ్యాలను ధ్వంసం చేసిన మంటలు, అమెరికాలో విధ్వంసం సృష్టించిన తుఫానులు ప్రస్తుత స్థాయిలలో కూడా ప్రపంచ తాపన అపారమైన మానవ నష్టాన్ని బయటపెట్టాయి. ఈ శతాబ్దంలో 3ఒసి పెరుగుదల అంచనా వేయడంతో ఇటీవలి కాలిఫోర్నియా కార్చిచ్చులు ఇంటికి దారితీసినట్లుగా, పెరుగుతున్న తీవ్రమైన అసహజ విపత్తుల నుండి తాము రోగనిరోధక శక్తిని కలిగిలేమని ధనిక దేశాలు తెలుసుకోవాలి. ప్రభుత్వాలు కొత్త టెక్నాలజీలను తగినంతగా నియంత్రించడంలో విఫలమవడం, నిఘా సాధనాలను దుర్వినియోగం చేయడం, కృత్రిమ మేధస్సును ఉపయోగించడం ద్వారా వివక్ష, అసమానతలను పెంచడం ద్వారా ప్రస్తుత, భవిష్యత్తు తరాలకు మరింత హాని కలిగిస్తున్నాయి. టెక్ సంస్థలు చాలా కాలంగా వివక్ష, నిరంకుశ పద్ధతులను సులభతరం చేశాయి. పైగా, అధ్యక్షుడు ట్రంప్ ఈ ధోరణిని మరింత తీవ్రతరం చేశారు. సోషల్ మీడియా కంపెనీలు రక్షణలను వెనక్కి తీసుకోవాలని ప్రోత్సహించారు. మెటా మూడవ పార్టీ వాస్తవ తనిఖీని తొలగించడం సహా ద్వేషపూరిత, హింసాత్మక కంటెంట్ వ్యాప్తిని అనుమతించే వ్యాపార నమూనాను రెట్టింపు చేశారు. ట్రంప్ పరిపాలన, టెక్ బిలియనీర్ల మధ్య సమన్వయం ప్రబలమైన అవినీతి, తప్పుడు సమాచారం, శిక్షార్హత, కార్పొరేట్ అధికారాన్ని స్వాధీనం చేసుకునే యుగానికి తలుపులు తెరిచే ప్రమాదం ఉంది. తన ప్రమాణ స్వీకారోత్సవంలో టెక్ బిలియనీర్లను ప్రధాన స్థానంలో కూర్చోబెట్టడం నుండి ప్రపంచంలోని అత్యంత ధనవంతుడికి ప్రభుత్వ యంత్రాంగానికి అపూర్వమైన ప్రాప్యతను ఇవ్వడం వరకు, అధ్యక్షుడు ట్రంప్ తన స్వార్థపరులైన, కార్పొరేట్ మిత్రులను మానవ హక్కులు లేదా చట్టపాలన పట్ల కనీస గౌరవం లేకుండా ఉన్మాదంగా ప్రవహించేలా చేస్తారని తెలుస్తోంది అని ఆగ్నెస్ కల్లామార్డ్ పేర్కొన్నారు. ఈ సంవత్సరం ట్రంప్ పరిపాలన ఐసిసి ప్రాసిక్యూటర్‌పై విధించిన సిగ్గులేని ఆంక్షలతో శక్తివంతమైన దేశాల నుండి పెరుగుతున్న వ్యతిరేకత ఉన్నప్పటికీ, అంతర్జాతీయ న్యాయం, బహుపాక్షిక సంస్థలు అత్యున్నత స్థాయిలో జవాబుదారీతనం కోసం ఒత్తిడి చేస్తూనే ఉండటం హర్షింపదగిన పరిణామం. గ్లోబల్ సౌత్ ప్రభుత్వాలు అనేక ముఖ్యమైన కార్యక్రమాలకు నాయకత్వం వహించాయి. ఇజ్రాయెల్, గాజా, లిబియా, మయన్మార్, రష్యాలోని సీనియర్ ప్రభుత్వ అధికారులు, సాయుధ సమూహాల నాయకులపై ఐసిసి అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. కాబట్టి మన దారికి ఎవరు అడ్డు వచ్చినా, మనం తమ స్వార్ధ ప్రయోజనాలకోసం, విచ్చలవిడిగా ప్రజల మానవ హక్కులను హరించడానికి ప్రయత్నించే పాలనలను ప్రతిఘటించడం కొనసాగించాలి. ఈ గ్రహం మీద ఉన్న ప్రతి ఒక్కరి స్వాభావిక గౌరవం, మానవ హక్కులపై మన ఉమ్మడి నమ్మకంలో మన విస్తారమైన, అస్థిరమైన ఉద్యమం ఎప్పటికీ ఐక్యంగా ఉంటుందని ఆశిద్దాం.

# సినిమా





# ఆసక్తి రేకెత్తించేలా ‘యముడు’ కొత్త పోస్టర్



ప్రస్తుతం మైథలాజికల్ టచ్ ఉన్న చిత్రాలు బ్లాక్ బస్టర్ హిట్లు అవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జగన్నాథ పిక్చర్స్ పతాకంపై జగదీష్ ఆమంచి హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించిన చిత్రం ‘యముడు’. ధర్మో రక్షతి రక్షితః అనే ఉప శీర్షిక. ఈ చిత్రంలో శ్రావణి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన పోస్టర్‌ను మేకర్లు రిలీజ్ చేశారు.

ఇది వరకు రిలీజ్ చేసిన ‘యముడు’ టైటిల్ పోస్టర్, దీపావళి స్పెషల్‌గా రిలీజ్ చేసిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా మరో పవర్ ఫుల్ పోస్టర్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో యముడి రూపంలో జగదీష్ అందరినీ భయపెట్టించేశారు. వెనకాల ఉన్న మహిషాకారం, యముడి చేతికి ఉన్న సంకెళ్లు ఇలా అన్నీ కూడా గూస్ బంప్స్ తెప్పించేలా ఉన్నాయి.

హీరోయిన్‌ను యమపాశంతో కట్టి పడేసిన తీరు, యముడి ఆహార్యంలో హీరో కనిపించిన తీరు చూస్తే రోమాలు నిక్కబొడుచుకోవాల్సిందే అనేలా ఉన్నాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో చిత్రయూనిట్ బిజీగా ఉంది. త్వరలోనే ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.

నటీనటులు : జగదీష్ ఆమంచి, శ్రావణి శెట్టి, ఆకాశ్ చల్లా తదితరులు

సాంకేతిక బృందం

బ్యానర్ : జగన్నాథ పిక్చర్స్

కథ, దర్శకుడు, నిర్మాత : జగదీష్ ఆమంచి

రైటర్ : హరి అల్లసాని, జగదీష్ ఆమంచి

స్క్రీన్ ప్లే : శివ కుంద్రపు


ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : రజిని ఆమంచి

ఎడిటర్ : కెసిబి హరి

డిఓపి : విష్ణు రెడ్డి వంగా

# రూ. 100 కోట్ల మార్క్‌వైపు ‘హిట్-3’ పరుగులు

**నాని, శైలేశ్ కొలను కాంబోలో ‘హిట్-3’**
**ఈ నెల 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన మూవీ**
**మొదటి రోజు వరల్డ్ వైడ్‌గా రూ. 43 కోట్ల గ్రాస్ వసూళ్లు**
**3 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 82కోట్ల (గ్రాస్)కు పైగా కలెక్షన్స్**
**ఈ మేరకు ప్రత్యేక పోస్టర్ ద్వారా అధికారికంగా ప్రకటించిన మేకర్స్**




నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శైలేశ్ కొలను కాంబినేషన్‌లో వచ్చిన తాజా చిత్రం ‘హిట్-3’ (హిట్ : ది థర్డ్ కేస్). హిట్ సిరీస్ లో మూడో సినిమా అయిన ‘హిట్-3’ ఈ నెల 1న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పాజిటివ్ టాక్‌తో ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతోంది. మొదటి రోజు వరల్డ్ వైడ్‌గా రూ. 43 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. రెండో రోజు కూడా మంచి కలెక్షన్లు రాబట్టింది. దాంతో ఈ చిత్రం రెండో రోజే సునాయాసంగా రూ. 50 కోట్ల మార్క్‌ను దాటేసింది. రెండు రోజుల్లోనే ‘హిట్ 3’ కలెక్షన్స్ ప్రపంచ వ్యాప్తంగా రూ. 62 కోట్లకు చేరాయి.

ఇక మూడోరోజు శనివారం వీకెండ్ కావడంతో హిట్-3 భారీ వసూళ్లు కొనసాగాయి. మొత్తంగా మూడు రోజుల్లో ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 82కోట్ల (గ్రాస్)కు పైగా రాబట్టినట్టు తాజాగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. “ఇట్స్ సర్కార్ షో” అంటూ చిత్ర బృందం ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ఈరోజు ఆదివారం కావడంతో ఈజీగా రూ. 100కోట్ల క్లబ్‌లోకి చేరుతుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

కాగా, ఈ మూవీలో నాని సరసన హీరోయిన్‌గా కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి నటించారు. మిక్కీ జే మేయర్ బాణీలు అందించారు. యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు.

# కమెడియన్ ప్రవీణ్ ‘బకాసుర రెస్టారెంట్’ ఫస్ట్‌లుక్ లుక్ విడుదల

కమెడియన్, నటుడు ప్రవీణ్ త్వరలోనే భకాసుర అనే రెస్టారెంట్‌ను ప్రారంభించబోతున్నారు.. అనే న్యూస్ అందరిలోనూ కాస్త ఆసక్తి కలిగించి వైరల్‌గా మారింది. అయితే ప్రవీణ్ నటుడిగా బిజీగానే ఉన్నాడు కదా.. మరీ వ్యాపారంలోకి ఎందుకు వెళ్లుతున్నాడు అనే సందేహం కూడా అందరిలో కలిగింది. అయితే ఎట్టకేలకు ఇప్పుడు ఈ న్యూస్‌పై ఓ క్లారిటీ వచ్చింది. ప్రవీణ్ ఎటువంటి రెస్టారెంట్‌ను పెట్టడం లేదు.. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం పేరు ‘భకాసుర రెస్టారెంట్’. ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను చిత్రబృందం శుక్రవారం విడుదల చేసింది.



ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రవీణ్ పెద్ద గరిటెతో వంట చేస్తుండటం.. ఆ పక్కనే ఇతర పాత్రలు ఆ పోస్టర్‌లో కనిపిస్తున్నాయి. ఆ పోస్టర్‌లోనే గమనిస్తే వైవా హర్ష, షైనింగ్ ఫణి మరో వైపు విచిత్రంగా సమ్‌థింగ్ స్పెషల్ పాత్రలుగా కనిపిస్తున్నారు. ఎన్నో విజయవంతమైన చిత్రాలతో మంచి నటుడిగా, కమెడియన్‌గా అందరికి సుపరిచితుడైన ప్రవీణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు.

ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది.ప్రమోషనల్ భాగంగా ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ “ హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. పూర్తి వినోదాత్మకంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతరంతో పాటు అన్ని వర్గాలు అలరించే అంశాలున్నాయి. ప్రతి సన్నివేశం అందరికి ఎంతో థ్రిల్‌ను పంచుతుంది. ప్రవీణ్ కెరీర్‌లో గుర్తుండిపోయే సినిమాగా ఇది ఉండబోతుంది. నటుడిగా ఆయనలోని మరో కోణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నారు. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు మా చిత్రం తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉంది’ అన్నారు.

# అల్లు అర్జున్ కోసం ప్రముఖ ఫిట్‌నెస్ ట్రైనర్ లాయిడ్ స్టీవెన్స్

**అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ తదుపరి చిత్రం**
**ఈ భారీ ప్రాజెక్ట్ కోసం ప్రత్యేకంగా సన్నద్ధమవుతున్న ఐకాన్ స్టార్**
**ఈ మూవీ కోసం బన్నీకి ప్రముఖ ఫిట్‌నెస్ ట్రైనర్ లాయిడ్ స్టీవెన్స్ శిక్షణ**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన తదుపరి చిత్రాన్ని కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో చేయనున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ ప్రాజెక్టుపై నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ అధికారిక ప్రకటన కూడా విడుదల చేసింది. ఇది డిఫరెంట్ జోనర్‌లో తెరకెక్కనున్న ప్రాజెక్ట్. దాంతో ఈ మూవీ కోసం బన్నీ ప్రత్యేకంగా సన్నద్ధమవుతున్నారు. అల్లు అర్జున్ ఈ చిత్రంలో మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం. అందుకు తగ్గట్టుగా తన శరీర ఆకృతిని మార్చుకునే పనిలో పడ్డారు.తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ ఫిట్‌నెస్ ట్రైనర్ లాయిడ్ స్టీవెన్స్ ఈ సినిమా కోసం బన్నీకి శిక్షణ ఇవ్వనున్నారని తెలుస్తుంది. ఇక, స్టీవెన్స్‌కు టాలీవుడ్‌తో మంచి అనుబంధం ఉంది. గతంలో ఆయన తారక్, మహేశ్ బాబు వంటి స్టార్ హీరోలకు ఫిట్‌నెస్ ట్రైనింగ్ ఇచ్చారు.

తాజాగా తాను ఐకాన్ స్టార్‌తో కలిసి పని చేయబోతున్నట్లు స్టీవెన్స్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన ఈరోజు ఎక్స్ (ట్విట్టర్) ద్వారా వెల్లడించారు. అల్లు అర్జున్‌తో కలిసి పనిచేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా బన్నీతో కలిసి దిగిన ఓ ఫొటోను ఆయన పంచుకున్నారు. ఇప్పుడు స్టీవెన్స్ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. లాయిడ్ స్టీవెన్స్ రాకతో అట్లీ మూవీలో బన్నీ సరికొత్త లుక్‌లో కనిపించడం ఖాయమని అభిమానులు అంటున్నారు.

# దిల్ రాజు ‘లార్వెన్ ఏఐ’ స్టూడియోను ప్రారంభించిన తెలంగాణ మంత్రి

**హైదరాబాద్‌లో ‘లార్వెన్ ఏఐ’ స్టూడియో ఏర్పాటు**
**ప్రముఖ నిర్మాత దిల్ రాజు చొరవ**
**మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభం**
**సినిమా నిర్మాణంలో ఏఐ వినియోగమే ప్రధాన లక్ష్యం**
**పలువురు టాలీవుడ్ ప్రముఖులు హాజరు**




తెలుగు చిత్ర పరిశ్రమలో సాంకేతిక వినియోగంలో మరో ముందడుగు పడింది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేసిన ‘లార్వెన్ ఏఐ’ స్టూడియోను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు శనివారం నాడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టూడియో లోగోను మరో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తెలుగు సినిమా రంగానికి చెందిన పలువురు దిగ్గజ దర్శకులు, ప్రముఖులు హాజరై దిల్ రాజుకు అభినందనలు తెలిపారు.

టెక్నాలజీతో హైదరాబాద్‌కు మరింత పేరు: మంత్రి శ్రీధర్ బాబు

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దిల్ రాజుతో తనకు ఎప్పటినుంచో మంచి పరిచయం ఉందని గుర్తు చేసుకున్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సినిమా నిర్మాణానికి జోడించాలనే బలమైన సంకల్పంతో దిల్ రాజు ఈ స్టూడియోను నెలకొల్పారని ప్రశంసించారు.

“ఇక్కడ ప్రదర్శించిన కొన్ని వీడియోలతోనే లార్వెన్ ఏఐ స్టూడియో సామర్థ్యం ఏమిటో అర్థమవుతోంది. టెక్నాలజీ విషయంలో మనం ప్రపంచవ్యాప్తంగా లీడర్స్‌గా నిరూపించుకున్నాం. ఈ లార్వెన్ స్టూడియో మన తెలంగాణకు, హైదరాబాద్ నగరానికి మరింత పేరు ప్రఖ్యాతులు తెస్తుందని ఆశిస్తున్నాను” అని అన్నారు.

కథను చెప్పడం దగ్గర నుంచి సినిమా పంపిణీ వరకు అన్ని దశల్లోనూ ‘ఏఐ’ సాంకేతికతను వినియోగించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. హాలీవుడ్‌తో పాటు తెలుగులో ‘కల్కి’ వంటి చిత్రాల బృందాలు ఇప్పటికే ఏఐను ఉపయోగించినట్లు గుర్తు చేశారు. చిత్ర పరిశ్రమలో ఏఐ విప్లవాత్మక మార్పులు తీసుకురానుందని, మార్పును స్వాగతించి ముందుకెళ్లేవారే నాయకులు అవుతారని మంత్రి అభిప్రాయపడ్డారు. దిల్ రాజు, ఆయన బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

సమయం, డబ్బు ఆదా అవుతుంది: నిర్మాత దిల్ రాజు

నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, సుమారు రెండేళ్ల క్రితమే ‘ఏఐ’ స్టూడియో ప్రారంభించాలనే ఆలోచన వచ్చిందని తెలిపారు. ఈ క్రమంలో ‘క్వాంటమ్ ఏఐ’ సంస్థను సంప్రదించి, సినిమా రంగంలో ‘ఏఐ’ వినియోగంపై విస్తృతంగా చర్చించినట్లు వివరించారు.

“ప్రీ ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్, ప్రమోషన్స్ వంటి సినిమా నిర్మాణంలోని అన్ని విభాగాల్లోనూ ఇకపై ‘ఏఐ’ భాగం కానుంది. స్క్రిప్టు సిద్ధమైన తర్వాత ఏఐ సహాయంతో సౌండ్ ఎఫెక్ట్స్, విజువల్స్‌తో పూర్తి సినిమాను ముందుగానే చూసుకునే అవకాశం ఉంటుంది. ఇదే మా ప్రధాన లక్ష్యం” అని దిల్ రాజు పేర్కొన్నారు.

భవిష్యత్తులో ‘ఏఐ’ మరిన్ని మార్పులు తీసుకువస్తుందని, దీనివల్ల సినిమాల సక్సెస్ రేటు పెరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ‘ఏఐ’ వాడకం ద్వారా దర్శకులు, రచయితలకు సమయం, నిర్మాతలకు డబ్బు ఆదా అవుతుందని, తద్వారా మరిన్ని మంచి చిత్రాలు నిర్మించే వీలు కలుగుతుందని ఆయన అన్నారు. ‘ఏఐ’ ఒక ‘ఎమోషన్స్ లేని అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)’ అవుతుందని చమత్కరించారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో దర్శకులు కె. రాఘవేంద్రరావు, సుకుమార్, నాగ్ అశ్విన్, అనిల్ రావిపూడి, వంశీ పైడిపల్లి, బాబీ (కె.ఎస్. రవీంద్ర), మోహనకృష్ణ ఇంద్రగంటి, వి.వి. వినాయక్ తదితరులు పాల్గొని, తెలుగు సినిమాలో వస్తున్న ఈ సాంకేతిక మార్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# క్రీడలు



## చరిత్ర సృష్టించిన కోహ్లీ.. వార్నర్ ఆల్‌టైమ్ రికార్డ్ బ్రేక్!

నిన్న బెంగళూరులో సీఎస్‌కే వర్సెస్ ఆర్‌సీబీ

రెండు రన్స్ తేడాతో ఆర్‌సీబీ థ్రిల్లింగ్ విక్టరీ

33 బంతుల్లో 62 రన్స్‌తో కీలక ఇన్నింగ్స్ ఆడిన కోహ్లీ

ఈ 62 పరుగులతో సీఎస్‌కేపై 1,146 రన్స్ పూర్తి చేసుకున్న వైనం

తద్వారా ఒక ప్రత్యర్థి జట్టుపై అత్యధిక రన్స్ చేసిన ప్లేయర్‌గా రికార్డు




శనివారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే)తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) రెండు పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 33 బంతుల్లో 62 రన్స్‌తో కీలక ఇన్నింగ్స్ ఆడాడు.

ఇది ఈ సీజన్‌లో రన్ మెషీన్‌కు ఏడవ హాఫ్ సెంచరీ. ఇక, ఈ అద్భుతమైన ఇన్నింగ్స్ కారణంగా కోహ్లీ ఐపీఎల్‌లో ఓ ఆల్ టైమ్ రికార్డును బ్రేక్ చేశాడు. అది కూడా ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌ను అధిగమించి ఈ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకోవడం విశేషం.

కోహ్లీ నిన్న చేసిన 62 పరుగులతో సీఎస్‌కేపై 1,146 రన్స్ పూర్తి చేసుకున్నాడు. తద్వారా ఒక ప్రత్యర్థి జట్టుపై అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా కోహ్లీ రికార్డుకెక్కాడు. కోహ్లీ కంటే ముందు డేవిడ్ వార్నర్ పేరిట ఈ రికార్డు ఉండేది. అతడు పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్)పై 1,134 పరుగులు చేశాడు.

ఐపీఎల్ చరిత్రలో ప్రత్యర్థిపై అత్యధిక పరుగులు

1,146 – విరాట్ కోహ్లీ వర్సెస్ (సీఎస్‌కే)

1,134 – డేవిడ్ వార్నర్ వర్సెస్ (పీబీకేఎస్)

1,130 – విరాట్ కోహ్లీ వర్సెస్ (డీసీ)

1,104 – విరాట్ కోహ్లీ వర్సెస్ (పీబీకేఎస్)

1,093 – డేవిడ్ వార్నర్ వర్సెస్ (కేకేఆర్)

ఇక, ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 213 పరుగుల భారీ స్కోరు చేసింది. ఈ భారీ లక్ష్య ఛేదనలో చెన్నై ఆఖరి వరకు పోరాడింది. ఆఖరి ఓవర్‌లో సీఎస్‌కే విజయానికి 15 రన్స్ కావాల్సి ఉండగా... 13 పరుగులే చేసింది. దాంతో రెండు పరుగుల తేడాతో బెంగళూరు విజయం సాధించింది.

అయితే, సీఎస్‌కే బ్యాటర్లలో 17 ఏళ్ల యువ కెరటం ఆయుష్ మాత్రే అద్భుత బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. కేవలం 48 బంతుల్లోనే 94 రన్స్ బాది, త్రుటిలో శతకం చేజార్చుకున్నాడు. మరో ఎండ్‌లో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా (45 బంతుల్లో 77 నాటౌట్) కూడా రాణించాడు. కానీ, చెన్నైను విజయ తీరాలకు చేర్చలేకపోయాడు. ఆర్‌సీబీ బౌలర్ యశ్ దయాల్ ఒత్తిడిని అధిగమించి ఆఖరి ఓవర్ ను జాగ్రత్తగా వేసి తన జట్టుకు రెండు పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విజయాన్ని అందించాడు.

## వ్యక్తిగత కారణం కాదు.. డ్రగ్స్ వాడటం వల్లే నెల రోజులు ఐపీఎల్‌కు దూరం: రబాడ

దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడ నెల రోజుల ఐపీఎల్ కు దూరం

నిషేధిత ఉత్ప్రేరకం వాడకం వల్లే సస్పెన్షన్

స్వయంగా అంగీకరించి, క్షమాపణలు చెప్పిన రబాడ




ఐపీఎల్ 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న దక్షిణాఫ్రికా స్టార్ పేసర్ కగిసో రబాడ నెల రోజుల క్రితం ఆటకు దూరమవ్వడానికి గల కారణం వెల్లడైంది. తాను నిషేధిత ఉత్ప్రేరకం (రిక్రియేషనల్ డ్రగ్) సేవించినట్లు నిర్ధారణ కావడంతోనే స్వదేశానికి వెళ్లాల్సి వచ్చిందని రబాడ స్వయంగా తెలిపాడు. ఈ మేరకు దక్షిణాఫ్రికా క్రికెటర్ల సంఘం (ఎస్ఏసీఏ) శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది.

ఏప్రిల్ 3న రబాడ కేవలం రెండు మ్యాచ్‌లు ఆడిన తర్వాత దక్షిణాఫ్రికాకు తిరిగి వెళ్ళాడు. 'ముఖ్యమైన వ్యక్తిగత కారణాల' వల్ల స్వదేశానికి వెళ్లినట్లు అప్పట్లో గుజరాత్ టైటాన్స్ యాజమాన్యం పేర్కొంది. అయితే, తాజాగా రబాడ విడుదల చేసిన ప్రకటన అసలు విషయాన్ని స్పష్టం చేసింది.

"నేను నిషేధిత ఉత్ప్రేరకం సేవించినట్లు పరీక్షల్లో తేలింది. దీనివల్ల తాత్కాలిక నిషేధానికి గురయ్యాను. అందుకే దక్షిణాఫ్రికాకు తిరిగి రావాల్సి వచ్చింది" అని రబాడ పేర్కొన్నాడు. తాను చేసిన పనికి ఎంతో చింతిస్తున్నానని, తన వల్ల నిరాశ చెందిన ప్రతి ఒక్కరికీ క్షమాపణలు చెబుతున్నానని రబాడ ఆవేదన వ్యక్తం చేశాడు.

క్రికెట్ ఆడటం తనకు దక్కిన గౌరవమని, దానిని ఎప్పటికీ తక్కువగా చూడనని తెలిపాడు. ఈ కష్టకాలంలో తనకు అండగా నిలిచిన వారికి రబాడ కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సంఘటన తన భవిష్యత్తును నిర్దేశించదని, మరింత కష్టపడి, అంకితభావంతో ఆడతానని పేర్కొన్నాడు.

## నేను ఆ విషయంలో ఫెయిలయ్యా.. ఆర్సీబీతో ఓటమి అనంతరం ధోనీ కీలక వ్యాఖ్యలు

చెన్నైపై రెండు పరుగుల తేడాతో ఆర్సీబీ విజయం

ఆయుష్ మాత్రే అద్భుత ఇన్నింగ్స్ వృథా

చివరి ఓవర్లో ధోనీ ఔట్.. మ్యాచ్ మలుపు

ఆఖరి ఓవర్లో చేతులెత్తేసిన చెన్నై

ఓటమికి తానే బాధ్యుడినని ధోనీ అంగీకారం




ఐపీఎల్ 2025లో భాగంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే)తో జరిగిన ఉత్కంఠ పోరులో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) రెండు పరుగుల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం చెన్నై సారథి ఎంఎస్ ధోనీ మాట్లాడుతూ ఈ ఓటమికి తనదే బాధ్యత అని చెప్పుకొచ్చాడు. అత్యధిక లక్ష్య ఛేదనకు చేరువగా వచ్చి ఓడిపోయినట్టు తెలిపాడు.

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 213 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ భారీ లక్ష్య ఛేదనలో చెన్నై ఆఖరి వరకు పోరాడింది. ముఖ్యంగా 17 ఏళ్ల యువ కెరటం ఆయుష్ మాత్రే అద్భుత బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. కేవలం 48 బంతుల్లోనే 94 పరుగులు చేసి, అసాధారణ పరిణతి కనబరిచాడు. మరో ఎండ్‌లో రవీంద్ర జడేజా (45 బంతుల్లో 77 నాటౌట్) కూడా రాణించినా, జట్టును విజయ తీరాలకు చేర్చలేకపోయాడు. మాత్రే వీరోచిత పోరాటం జట్టు ఓటమితో వృథా అయింది.

ఆఖరి ఓవర్లలో ఒత్తిడి పెరిగిన సమయంలో ధోనీ (8 బంతుల్లో 12) క్రీజులోకి వచ్చాడు. అంతకుముందు ఓవర్‌లో భువనేశ్వర్ కుమార్ బౌలింగ్‌లో ఓ సిక్సర్ బాదడంతో ఆశలు చిగురించాయి. అయితే, యశ్ దయాళ్ వేసిన చివరి ఓవర్లో సమీకరణం ఉత్కంఠగా మారింది. ఆ ఓవర్లో ధోనీ ఆశించిన షాట్లు ఆడలేకపోయాడు. మూడు బంతుల్లో 13 పరుగులు అవసరమైన కీలక దశలో ధోనీ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. ఇదే మ్యాచ్‌లో నిర్ణయాత్మక మలుపుగా మారింది.

మ్యాచ్ అనంతరం ధోనీ మాట్లాడుతూ "నేను బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు, అవసరమైన పరుగులు, వేస్తున్న బంతులను బట్టి చూస్తే.. ఒత్తిడి తగ్గించడానికి నేను మరికొన్ని షాట్లను బాది ఉండాల్సింది. ఈ ఓటమికి నాదే బాధ్యత" అని అంగీకరించాడు. ధోనీ ఔటైన తర్వాత కూడా మ్యాచ్‌లో నాటకీయత తగ్గలేదు. యశ్ దయాళ్ నడుము ఎత్తులో నో-బాల్ వేయడంతో సీఎస్కేకు ఊరట లభించింది. క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే తొలి బంతికే సిక్సర్ బాదడంతో సమీకరణం 3 బంతుల్లో 6 పరుగులకు చేరింది. విజయం చెన్నై వైపు మొగ్గుతున్నట్టు కనిపించినా, యశ్ దయాళ్ ఒత్తిడిని అధిగమించి చివరి బంతులను జాగ్రత్తగా వేసి ఆర్సీబీకి రెండు పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విజయాన్ని అందించాడు.

అంతకుముందు, ఆర్సీబీ ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ ఆల్ రౌండర్ రొమారియో షెపర్డ్ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 14 బంతుల్లోనే 53 పరుగులు బాది స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఖలీల్ అహ్మద్, మతీశ పతిరణ బౌలింగ్‌ను అతను చీల్చి చెండాడాడు. విరాట్ కోహ్లీ (62), జాకబ్ బెథెల్ (55) కూడా అర్ధ శతకాలతో రాణించి జట్టు భారీ స్కోరుకు దోహదపడ్డారు.

## 14 బంతుల్లో ఫిఫ్టీ కొట్టిన షెపర్డ్... ఆర్సీబీ భారీ స్కోరు

చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ ఐ సీఎస్కే

ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 213/5

కోహ్లీ, బెతెల్ అర్ధసెంచరీలు

చివర్లో సుడిగాలి ఇన్నింగ్స్ ఆడిన రొమారియో షెపర్డ్




ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరుగుతున్నమ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాటర్లు పరుగుల వరద పారించారు. బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వేదికగా శనివారం రాత్రి జరుగుతున్న ఈ పోరులో, టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 213 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్లు విరాట్ కోహ్లీ (62), జాకబ్ బెథెల్ (55) అర్ధ శతకాలతో బలమైన పునాది వేయగా, చివర్లో రోమారియో షెపర్డ్ (53లి) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. షెపర్డ్ కేవలం 14 బంతుల్లోనే అర్ధసెంచరీ సాధించడం హైలైట్ గా నిలిచింది.

ఇది ఐపీఎల్ లోనే రెండో ఫాస్టెస్ట్ అర్ధసెంచరీ. ఐపీఎల్ లో అత్యంత వేగవంతమైన ఫిఫ్టీ సాధించిన రికార్డు యశస్వి జైస్వాల్ పేరిట ఉంది. 2023 సీజన్ లో జైస్వాల్ 13 బంతుల్లోనే అర్ధసెంచరీ నమోదు చేశాడు. ఇక, కేఎల్ రాహుల్, ప్యాట్ కమిన్స్ 14 బంతుల్లో అర్ధసెంచరీ సాధించగా, ఇప్పుడు రొమారియా షెపర్డ్ వారిద్దరి సరసన చేరాడు.

నేటి మ్యాచ్ లో, ఇన్నింగ్స్ ఆరంభించిన ఆర్సీబీకి ఓపెనర్లు కోహ్లీ, బెథెల్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. ముఖ్యంగా విరాట్ కోహ్లీ తనదైన శైలిలో చెలరేగాడు. కేవలం 33 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 62 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. మరో ఓపెనర్ జాకబ్ బెథెల్ కూడా దూకుడుగా ఆడి 33 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 55 పరుగులు సాధించాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 9.5 ఓవర్లలో 97 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. పవర్ ప్లే ముగిసేసరికి ఆర్సీబీ వికెట్ నష్టపోకుండా 71 పరుగులు చేసింది.

అయితే, బలమైన స్థితిలో కనిపించిన ఆర్సీబీని చెన్నై బౌలర్ మతీశ పతిరణ దెబ్బతీశాడు. వరుస విరామాల్లో కీలక వికెట్లు పడగొట్టాడు. ముందుగా ప్రమాదకరంగా మారుతున్న బెథెల్‌ను, ఆ తర్వాత క్రీజులో కుదురుకునే ప్రయత్నం చేసిన దేవ్‌దత్ పడిక్కల్ (15 బంతుల్లో 17), కెప్టెన్ రజత్ పాటిదార్ (15 బంతుల్లో 11)లను పెవిలియన్ పంపాడు. జితేష్ శర్మ (7) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. నూర్ అహ్మద్ అతడిని ఔట్ చేయగా, కోహ్లీ వికెట్‌ను సామ్ కరన్ తీశాడు.

ఒక దశలో 17.4 ఓవర్లకు 157/5 స్కోరుతో ఆర్సీబీ ఇన్నింగ్స్ నెమ్మదించినట్లు కనిపించినా, చివర్లో వచ్చిన రోమారియో షెపర్డ్ మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. ఆఖరి ఓవర్లలో చెన్నై బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 14 బంతులు ఎదుర్కొన్న షెపర్డ్, 4 ఫోర్లు, 6 సిక్సర్లతో అజేయంగా 53 పరుగులు సాధించాడు. అతని స్ట్రైక్ రేట్ (378.57) విధ్వంసానికి అద్దం పడుతోంది. షెపర్డ్ మెరుపు ఇన్నింగ్స్ కారణంగా ఆర్సీబీ స్కోరు 200 మార్కును దాటి 213 పరుగులకు చేరింది. ఇన్నింగ్స్ 19వ ఓవర్లో షెపర్డ్ ఏకంగా 33 పరుగులు పిండుకున్నాడు.

చెన్నై బౌలర్లలో మతీశ పతిరణ 4 ఓవర్లలో 36 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. నూర్ అహ్మద్ 4 ఓవర్లలో కేవలం 26 పరుగులిచ్చి ఒక వికెట్ తీసి పొదుపుగా బౌలింగ్ చేశాడు. సామ్ కరన్ (3 ఓవర్లలో 34 పరుగులకు 1 వికెట్) పర్వాలేదనిపించాడు. అయితే, ఖలీల్ అహ్మద్ (3 ఓవర్లలో 65 పరుగులు) అత్యంత ధారాళంగా పరుగులు సమర్పించుకున్నాడు. రవీంద్ర జడేజా, అన్షుల్ కాంబోజ్‌లకు వికెట్లు దక్కలేదు.

కాగా, ఆర్సీబీ ఇన్నింగ్స్ కొనసాగుతున్న సమయంలో సీఎస్కే బౌలర్ పతిరణ వికెట్ తీసిన ఆనందంలో ధ్యానం చేస్తున్నట్టుగా సెలబ్రేట్ చేసుకోవడాన్ని కోహ్లీ వింతగా చూడడం అందరి దృష్టిని ఆకర్షించింది.




# ఆరోగ్యం



## రాబోయే ఐదేళ్లలో 50 శాతం పెరగనున్న గుండె జబ్బులు.. కారణాలు ఇవే!

**పొగాకు, గంజాయి వాడకంతో గుండె జబ్బుల ముప్పు పెరుగుతుందని పరిశోధకుల హెచ్చరిక**

**2030 నాటికి పొగాకు సంబంధిత గుండె మరణాలు 43.7 % పెరిగే అవకాశం ఉందని వెల్లడి**

**నియంత్రణ, అవగాహన పెంచాలని నిపుణుల సూచన**




రాబోయే ఐదేళ్లలో గుండె జబ్బులు, మరణాలు ఏకంగా 50 శాతం మేర పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలి కాలంలో పెరిగిపోతున్న పొగాకు వాడకం, గంజాయి వినియోగమే దీనికి కారణమని తెలిపారు. ఈమేరకు వాషింగ్టన్ డీసీలో జరిగిన సొసైటీ ఫర్ కార్డియోవాస్కులర్ యాంజియోగ్రఫీ అండ్ ఇంటర్వెన్షన్స్ (ఎస్ సీఏఐ) 2025 సైంటిఫిక్ సెషన్స్‌లో సమర్పించిన రెండు కొత్త అధ్యయనాలలో ఈ విషయం వెల్లడించారు. పొగాకు, గంజాయి వాడకం వల్ల గుండెకు పొంచి ఉన్న ప్రమాదాలను ఈ అధ్యయనాలు మరోసారి నొక్కి చెప్పాయి.

వేన్ స్టేట్ యూనివర్సిటీ పరిశోధకులు ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ (కరోనరీ ఆర్టరీ వ్యాధి) పై దృష్టి సారించారు. 1999 నుంచి 2020 మధ్యకాలంలో 25 ఏళ్లు పైబడిన వారి హెల్త్ డేటాను విశ్లేషించారు. దీని ప్రకారం.. 2030 నాటికి పొగాకు వాడకం వల్ల సంభవించే గుండె జబ్బుల మరణాలు 43.7% పెరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. మహిళల్లో మరణాల రేటు తగ్గినప్పటికీ, పురుషుల్లో మాత్రం ఈ ముప్పు తీవ్రంగా పెరుగుతోందని తేలింది. "పొగాకు సంబంధిత ఇస్కీమిక్ గుండె జబ్బు ఇప్పటికీ ప్రధాన మరణకారణంగానే ఉంది. ఏ వర్గాలు ఎక్కువ ప్రమాదంలో ఉన్నాయో గుర్తించడం ప్రజారోగ్య కార్యక్రమాల రూపకల్పనకు కీలకం" అని వేన్ స్టేట్ యూనివర్సిటీ పరిశోధకులు రూపేష్ వెంపటి తెలిపారు.

మరో అధ్యయనాన్ని అమెరికాలోని సినాయ్ హాస్పిటల్ పరిశోధకులు నిర్వహించారు. గుండె వైఫల్యంతో బాధపడుతున్న 1.3 మిలియన్లకు పైగా రోగులను వీరు పరిశీలించారు. గంజాయి వినియోగ రుగ్మత (సీయూడీ) ఉన్నవారిలో తీవ్రమైన గుండె సమస్యల ప్రమాదం గణనీయంగా ఎక్కువగా ఉన్నట్లు కనుగొన్నారు. గుండె వైఫల్యంతో పాటు సీయూడీ బాధితుల్లో గుండెపోటు వచ్చే అవకాశం 50%, కార్డియోజెనిక్ షాక్ (గుండె రక్తాన్ని పంప్ చేయలేని స్థితి) ఏర్పడే ప్రమాదం 27%, అరిథ్మియా (గుండె లయ తప్పడం) వచ్చే అవకాశం 48% ఎక్కువగా ఉన్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో గంజాయి వినియోగం వల్ల కలిగే గుండె నష్టాల గురించి రోగులకు ముందుగానే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సినాయ్ హాస్పిటల్ ఇంటర్నల్ మెడిసిన్ రెసిడెంట్ డాక్టర్ సయ్యద్ ఇషాక్ నొక్కిచెప్పారు.

## ఇది సరిగ్గా తీసుకుంటే గుండెకు మేలు చేస్తుంది... మోతాదు మించితే హానికరం!

**ఆరోగ్యానికి ఆవశ్యకమైన ఖనిజం సెలీనియం**

**సరైన మోతాదులో తీసుకుంటే గుండె జబ్బుల ముప్పు తగ్గుదల**

**సైంటిఫిక్ రిపోర్ట్స్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం వెల్లడి**

**మోతాదు మించితే ప్రయోజనాలకు బదులు హానికరం**

**ఆహార పదార్థాల ద్వారానే సెలీనియం గ్రహించడం ఉత్తమం**




మన శరీరానికి అవసరమైన పోషకాల జాబితాలో ఉండే సెలీనియం గురించి చాలా మందికి తెలియదు. కానీ ఈ సూక్ష్మ ఖనిజ లవణం మన ఆరోగ్యానికి అత్యంత కీలకమని, ముఖ్యంగా గుండె ఆరోగ్య పరిరక్షణలో దీని పాత్ర ఎంతో ఉందని తాజా అధ్యయనాలు నొక్కి చెబుతున్నాయి. సరైన పరిమాణంలో తీసుకుంటే గుండెకు మేలు చేసే సెలీనియం, అదే మోతాదు మించితే మాత్రం హానికరం కావచ్చని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.

అధ్యయనంలో కీలక అంశాలు

ఇటీవల "సైంటిఫిక్ రిపోర్ట్స్" అనే ప్రముఖ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం సెలీనియం వినియోగానికి, గుండె జబ్బుల ముప్పుకు మధ్య ఉన్న సంబంధాన్ని విశ్లేషించింది. నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేషన్ సర్వే (%చీనాూచీజుూ%) డేటాను ఉపయోగించి జరిపిన ఈ పరిశోధనలో, శరీరానికి అవసరమైనంత మేర సెలీనియం తీసుకోవడం వల్ల గుండెపోటు వంటి హృదయ సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని తేలింది. అయితే, అవసరానికి మించి సెలీనియం తీసుకోవడం వల్ల ఈ ప్రయోజనాలు తారుమారయ్యే అవకాశం ఉందని కూడా పరిశోధకులు హెచ్చరించారు.

సెలీనియం ఎందుకు ముఖ్యం? ఆహార వనరులు ఏమిటి?

సెలీనియం ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని (%శీఞఱఅఞజవ ర్‌తీవం%) తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ఈ ఆక్సీకరణ ఒత్తిడి గుండె జబ్బులకు దారితీసే ప్రధాన కారణాలలో ఒకటి. జీవక్రియలు సక్రమంగా జరగడానికి, థైరాయిడ్ గ్రంధి పనితీరు మెరుగుపడటానికి కూడా సెలీనియం అవసరం.

మనకు రోజువారీ ఆహారం ద్వారా లభించే సెలీనియం వనరులలో కొన్ని...

బ్రెజిల్ నట్స్%లి గుడ్లు

పొద్దుతిరుగుడు విత్తనాలు

సముద్ర ఆహారం (చేపలు, రొయ్యలు మొదలైనవి)

తృణధాన్యాలు

పాల ఉత్పత్తులు

మాంసం

సప్లిమెంట్లు అవసరమా? రోజుకు ఎంత మోతాదు తీసుకోవాలి?శరీరం ఆహారం నుంచి సెలీనియంను సమర్థవంతంగా గ్రహిస్తుందని, సప్లిమెంట్ల (మాత్రల) రూపంలో కాకుండా ఆహార వనరుల ద్వారా లభించే సెలీనియం ప్రభావం గురించే తమ అధ్యయనంలో పరిశీలించినట్లు పరిశోధకులు తెలిపారు. కాబట్టి, సప్లిమెంట్ల అవసరం సాధారణంగా ఉండదు. నేషనల్ హెల్త్ ఇన్‌స్టిట్యూట్ (%చీఫ్‌అశీఖుశ్రీ ఎఖుశ్రీష్ట్ర ×అర్‌థిబ్‌వ%) ప్రకారం, వయోజనులకు రోజుకు 55 మైక్రోగ్రాముల (%ఎఎష్త్ర%) సెలీనియం అవసరం. గర్భిణీ స్త్రీలకు 60 %ఎఎష్త్ర%, పాలిచ్చే తల్లులకు 70 %ఎఎష్త్ర% వరకు అవసరం పడవచ్చు.

సెలీనియం స్థాయిలు మరీ తక్కువగా ఉండటం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడం, అధిక ఆక్సీకరణ ఒత్తిడి, అధిక ట్రైగ్లిజరైడ్ స్థాయిలు వంటి సమస్యలు తలెత్తవచ్చు. అయితే, మోతాదుకు మించి తీసుకోవడం కూడా ఆరోగ్యానికి మంచిది కాదని గుర్తుంచుకోవాలి.

సెలీనియం వల్ల ఇతర ఆరోగ్య ప్రయోజనాలు

గుండె ఆరోగ్యంతో పాటు, సెలీనియం వల్ల మరికొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి:

థైరాయిడ్ పనితీరు మెరుగుదల: థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి సెలీనియం అవసరం. ఇది జీవక్రియలను నియంత్రిస్తుంది.

రోగనిరోధక శక్తి: శరీర రోగనిరోధక వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడానికి సెలీనియం తోడ్పడుతుంది.

వాపు నిరోధక లక్షణాలు: శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడి, ఆర్థరైటిస్ వంటి సమస్యలకు ఉపశమనం కలిగించవచ్చు.

మానసిక స్థితి: శరీరంలో తగినంత సెలీనియం స్థాయిలు ఆందోళన, డిప్రెషన్ లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

సెలీనియం ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే కీలకమైన ఖనిజం అయినప్పటికీ, దానిని సరైన మోతాదులో, సహజ ఆహార వనరుల ద్వారా తీసుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. ఏదైనా ఆరోగ్య సమస్య లేదా సందేహం ఉంటే వైద్య నిపుణులను సంప్రదించడం శ్రేయస్కరం.

## టెన్షన్లు తట్టుకోలేక మద్యం తాగుతున్నారా... మరి నిపుణులు చెప్పేది కూడా వినండి!

**మద్యం తాత్కాలిక ఉపశమనం మాత్రమేనంటున్న నిపుణులు**

**దీర్ఘకాలిక ఆందోళన పెంచుతుందని వెల్లడి**

**రక్తంలో తగ్గుతున్న ఆల్కహాల్ స్థాయిలతో మానసిక కుంగుబాటు**

**క్రమంగా వ్యసనంగా మారి, మరిన్ని ఆరోగ్య సమస్యలకు కారణం**

**మెదడు పనితీరు, సెరోటోనిన్‌పై ప్రభావం.. క్యాన్సర్ ప్రమాదం ఉందంటున్న డబ్ల్యూహెచ్ఓ**




తీవ్రమైన ఒత్తిడి లేదా ఏదైనా ముఖ్యమైన పని ముందు కాస్త మద్యం సేవిస్తే ఆందోళన తగ్గుతుందని, నరాలు తేలికపడతాయని చాలామంది భావిస్తుంటారు. కొందరు మందుబాబులను ఎందుకు మద్యం తాగారని ప్రశ్నిస్తే, టెన్షన్లు తట్టుకోలేక అనే సమాధానం వినిపిస్తుంటుంది. సినిమాల్లో కూడా ఇలాంటివి చూస్తుంటాం. అయితే, ఇది కేవలం తాత్కాలిక ఉపశమనమేనని, దీర్ఘకాలంలో మద్యం ఆందోళనను తగ్గించడానికి బదులు మరింత పెంచుతుందని మానసిక ఆరోగ్య నిపుణులు గట్టిగా హెచ్చరిస్తున్నారు.

మద్యం కేంద్ర నాడీ వ్యవస్థపై మత్తుమందులా పనిచేస్తుంది. అందుకే తాగిన వెంటనే కొంత ప్రశాంతత లభించినట్లు అనిపిస్తుంది. కానీ, యశోదా హాస్పిటల్స్ సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎ. రాజేష్ దీనిపై స్పందిస్తూ, "రక్తంలో ఆల్కహాల్ స్థాయి (%దీూజ%) తగ్గడం ప్రారంభమైన వెంటనే, మానసిక కుంగుబాటు, ఆందోళన లక్షణాలు మళ్లీ తలెత్తుతాయి, కొన్నిసార్లు ముందుకన్నా తీవ్రంగా ఉంటాయి. మద్యం ప్రభావం తగ్గాక వచ్చే ఆందోళనను 'హ్యాంగైటీ' (%ఝఅస్త్రఇఱవ్‌ఎ%) అని అంటారు" అని వివరించారు.

ఒత్తిడిని ఎదుర్కోవడానికి పదేపదే మద్యంపై ఆధారపడటం ప్రమాదకరం. ఇది క్రమంగా వ్యసనంగా (డిపెండెన్సీ) మారుతుంది. కాలక్రమేణా, అదే స్థాయి ఉపశమనం కోసం ఎక్కువ మద్యం అవసరమవుతుంది. ఇది మెదడులోని సెరోటోనిన్ వంటి రసాయనాల సమతుల్యతను దెబ్బతీసి, ఆందోళన సమస్యలను మరింత జటిలం చేస్తుంది. సాధారణ ఆందోళన రుగ్మత పానిక్ అటాక్స్ వంటి మానసిక సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం మద్యపానాన్ని విషపూరితమైనదిగా, వ్యసనానికి గురిచేసేదిగా, క్యాన్సర్ కారకంగా (%+తీశీబజూ 1 ఝతీఎఱఅశీస్త్రవఅ%) వర్గీకరించింది. రొమ్ము, పేగు క్యాన్సర్లతో సహా ఏడు రకాల క్యాన్సర్లకు మద్యం కారణమని పేర్కొంది. "ఏ రూపంలో, ఎంత స్వల్ప పరిమాణంలో తీసుకున్నా మద్యం ఆరోగ్యానికి హానికరమే" అని ఇటీవలి పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయని డాక్టర్ నాజియా దల్వాయ్ తెలిపారు.

ఆందోళన, ఒత్తిడిని ఎదుర్కోవడానికి మద్యానికి బదులు ఆరోగ్యకరమైన మార్గాలున్నాయి. గాఢ శ్వాస వ్యాయామాలు, క్రమం తప్పని శారీరక శ్రమ, మంచి నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారం, మైండ్‌ఫుల్‌నెస్, యోగా, ధ్యానం వంటివి ఒత్తిడిని జయించడానికి సమర్థవంతంగా పనిచేస్తాయి. అవసరమైతే మానసిక నిపుణులను సంప్రదించి కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ వంటి చికిత్సలు తీసుకోవడం మేలు. మద్యం తాత్కాలిక మాయే తప్ప, శాశ్వత పరిష్కారం కాదని గుర్తుంచుకోవాలని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## నెల రోజుల పాటు రెగ్యులర్ గా అల్లం తింటే ఏమవుతుంది?

**అల్లంలో జింజెరాల్, షోగావోల్, జింజిబెరీన్ వంటి కీలక సమ్మేళనాలు**

**వాపు, వికారం, కండరాల నొప్పి తగ్గింపులో సహాయకారి**

**జీర్ణక్రియ మెరుగుదల, మలబద్ధకం నివారణకు దోహదం**

**కొలెస్ట్రాల్ నియంత్రణ, రోగనిరోధక శక్తి పెంపు**

**రుతుక్రమ సమయంలో నొప్పి నుంచి ఉపశమనం**

మన వంటగదిలో సులభంగా లభించే అల్లం కేవలం వంటకాలకు రుచిని అందించడమే కాదు, ఆరోగ్యానికి ఓ దివ్యౌషధంలా పనిచేస్తుందని మీకు తెలుసా? నెల రోజుల పాటు రోజూ చిన్న అల్లం ముక్కను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరానికి ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అల్లంలో దాగి ఉన్న ఆ అద్భుత గుణాలేంటో తెలుసుకుందాం.

అల్లం ఘాటైన రుచిని కలిగి ఉండటమే కాకుండా, ఎన్నో ఔషధ గుణాలను తనలో నింపుకుంది. ఇందులో జింజెరాల్, షోగావోల్, జింజిబెరీన్ వంటి శక్తివంతమైన బయోయాక్టివ్ సమ్మేళనాలతో పాటు విటమిన్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. శతాబ్దాలుగా అనేక రకాల అనారోగ్యాలను నయం చేయడానికి అల్లాన్ని సంప్రదాయ వైద్యంలో విరివిగా ఉపయోగిస్తున్నారు.

అల్లంలో ఉండే 'జింజెరాల్' అనే పదార్థం వికారం, వాంతులు వంటి లక్షణాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కీళ్ల వాపులను తగ్గించడానికి కూడా ఇది సహాయపడుతుంది. అలాగే, 'షోగావోల్' అనే సమ్మేళనానికి నొప్పిని నివారించే గుణం ఉంది. ఇది క్యాన్సర్, గుండె జబ్బుల నివారణలోనూ తోడ్పడుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇక అల్లంలోని 'జింజిబెరీన్' జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో ముఖ్య భూమిక పోషిస్తుంది.

ఇవే కాకుండా, అల్లానికి యాంటీ-డయాబెటిక్ గుణాలు ఉన్నాయని, మెదడు పనితీరును మెరుగుపరుస్తుందని, రోగనిరోధక శక్తిని పెంచుతుందని పలు పరిశోధనల్లో వెల్లడైంది. రోజూ దాదాపు 1.5 సెంటీమీటర్ల అల్లం ముక్కను చిన్న చిన్న ముక్కలుగా చేసి టీ, స్మూతీ లేదా కూరల్లో కలుపుకుని తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయని సూచిస్తున్నారు.

అల్లం వల్ల కలిగే మరికొన్ని ప్రయోజనాలు

వాపు తగ్గింపు: శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ (వాపు)ను తగ్గించే యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అల్లంలో ఉన్నాయి.

వికారం దూరం: ముఖ్యంగా ఉదయం వేళల్లో వికారం, గర్భవతులు, కీమోథెరపీ తీసుకునే వారిలో వికారపు లక్షణాలను తగ్గించడంలో అల్లం సమర్థవంతంగా పనిచేస్తుంది.

కండరాల నొప్పి నివారణ: క్రమం తప్పకుండా అల్లం తీసుకోవడం వల్ల కండరాల నొప్పులు, కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

జీర్ణక్రియ: మలబద్ధకం వంటి సమస్యలతో బాధపడేవారికి అల్లం మంచి మిత్రుడు. ఇది జీర్ణక్రియను సులభతరం చేస్తుంది.

రుతుక్రమ నొప్పి: నెలసరి సమయంలో వచ్చే కడుపు నొప్పిని తగ్గించడంలో అల్లం నొప్పి నివారణ మందుల వలే పనిచేస్తుందని చెప్పవచ్చు.

కొలెస్ట్రాల్ నియంత్రణ: నెలరోజుల పాటు రోజూ అల్లం తీసుకోవడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ట్రైగ్లిజరైడ్స్) స్థాయిలు తగ్గుతాయని తేలింది.


రోగనిరోధక శక్తి: అల్లంలోని యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. జలుబు, వైరల్ ఇన్‌ఫెక్షన్ల నుంచి త్వరగా కోలుకోవడానికి ఇది సహాయపడుతుంది.



# వ్యాపారం



## హైదరాబాద్‌లో తనదైన శైలిలో పెయింట్ స్టూడియోను ప్రారంభించిన బిర్లా ఓపస్ పెయింట్స్- మీ అన్ని పెయింటింగ్ అవసరాలకు అనువైన ప్రదేశం




కస్టమర్-కేంద్రీకృత విధానంతో ఏర్పాటైన హైదరాబాద్‌లోని కొత్త పెయింట్ స్టూడియో, ఇంటి యజమానులకు లీనమయ్యే, వ్యక్తిగతీకరించిన పెయింటింగ్ అనుభవాన్ని అందించడానికి బిర్లా ఓపస్ పెయింట్స్ నిబద్ధతకు అనుగుణంగా ఏర్పాటైంది.

నిపుణుల సంప్రదింపులతో అత్యాధునిక సాంకేతికతను సమగ్రపరచడం ద్వారా, హైదరాబాద్ పెయింట్ స్టూడియో అలంకరణ రంగంలో అనుభవపూర్వక రిటెయిల్‌కు డిమాండ్‌ను పెంచుతోంది.

28 ఏప్రిల్ 2025, హైదరాబాద్: ఆదిత్య బిర్లా గ్రూప్ కంపెనీ గ్రాసిమ్ ఇండస్ట్రీస్‌లో భాగమైన బిర్లా ఓపస్ పెయింట్స్, ఈరోజు హైదరాబాద్‌లో తన బిర్లా ఓపస్ పెయింట్ స్టూడియోను (కంపెనీ యాజమాన్యంలోని మరియు కంపెనీ ఆపరేటెడ్ ఎక్స్‌పీరియన్స్ స్టోర్) ప్రారంభించామని ప్రకటించింది. గురుగ్రామ్, లక్నో, ముంబయి, నవీ ముంబయి, బెంగళూరులో ఇప్పటికే విజయవంతంగా ప్రారంభించిన అనంతరం, పెయింట్ మరియు డెకర్ పరిశ్రమను ఆవిష్కరణ, ప్రీమియం ఆఫర్‌లు మరియు నిజంగా లీనమయ్యే కస్టమర్ అనుభవం ద్వారా మార్చాలనే బ్రాండ్ నిబద్ధతను ఈ విస్తరణ మరింత బలోపేతం చేస్తుంది.

బిర్లా ఓపస్ పెయింట్స్ హైదరాబాద్ స్టూడియో సాధారణ రిటైల్ ప్రయాణాన్ని స్ఫూర్తిదాయకమైన, లీనమయ్యే అనుభవంగా మార్చడానికి ఆలోచనాత్మకంగా రూపొందించారు. ఈ పెయింట్ స్టూడియో సంప్రదాయ పెయింట్ దుకాణాలకు అతీతంగా సృజనాత్మకతకు కేంద్రంగా తీర్చిదిద్దారు. ఇది ఒక ఎక్స్‌పీరియన్స్ కేంద్రం. ఇది వినియోగదారుల సృజనాత్మకతను మరింత కొత్తగా ఆవిష్కరించుకునేందుకు, నిజ జీవిత వాతావరణంలో రంగులను తాకడానికి, అనుభూతి చెందడానికి మరియు ఆస్వాదించేందుకు అనుమతిస్తుంది. వినియోగదారుల వ్యక్తిగతీకరించిన గైడ్ ద్వారా షేడ్ ఎంపిక, టెక్చర్‌లు, వినియోగించే నైపుణ్యాలపై నిపుణుల నుంచి ఉచిత మార్గదర్శకత్వాన్ని కూడా పొందవచ్చు. అధునాతన విజువలైజేషన్ సాధనాలు ఇంటి యజమానులు వారు ఎంచుకున్న రంగులు నిజ జీవిత సెట్టింగ్‌లలో ఎలా కనిపిస్తాయో ముందస్తుగా వీక్షించేందుకు సహాయపడతాయి. పెయింట్‌లకు మించి, పెయింట్ స్టూడియో వాల్‌కవరింగ్‌లు, డిజైనర్ ఫినిషింగ్‌లు మరియు సమగ్ర డెకర్ సొల్యూషన్ కోసం స్పెషాలిటీ కోటింగ్ ఎంపికలను కూడా కలిగి ఉంది.

ఈ స్టోర్ 170 కన్నా ఎక్కువ ఉత్పత్తులను ప్రదర్శించడమే కాకుండా, రంగుల ఎంపికపై నిపుణుల సంప్రదింపులు, వినూత్న అప్లికేషన్ టెక్నిక్‌లు మరియు గొప్ప స్థానిక వారసత్వం నుంచి ప్రేరణ పొందిన క్యూరేటెడ్ డెకర్ సొల్యూషన్‌లతో సహా పలు ప్రత్యేక సేవలను అందిస్తుంది. ఇది స్థానిక అభిరుచులు, వారసత్వానికి అనుగుణమైన ఎంపికలతో శక్తివంతమైన నగర స్ఫూర్తిని ప్రతిబింబించే ప్రత్యేకమైన షేడ్స్‌ను క్యూరేటెడ్ డెకర్ ప్యాకేజీలను అందిస్తుంది. భారతదేశం వ్యాప్తంగా, తన రిటైల్ పాదముద్రను విస్తరించే లక్ష్యంతో బిర్లా ఓపస్ పెయింట్స్ వృద్ధి వ్యూహంలో ఈ ప్రారంభం కూడా ఒక ముఖ్యమైన అడుగు. అనుభవపూర్వక రిటైల్‌పై దృష్టి సారించి, రాబోయే నెలల్లో ఢిల్లీ, హైదరాబాద్, కోల్‌కతా, జైపూర్, అహ్మదాబాద్ మరియు సూరత్‌లలో అదనపు అనుభవ కేంద్రాలను ప్రారంభించాలని కంపెనీ యోచిస్తోంది.

బిర్లా ఓపస్ పెయింట్స్ సీఈఓ రక్షిత్ హర్గవే మాట్లాడుతూ, "హైదరాబాద్‌లోని మా కొత్త పెయింట్ స్టూడియో కేవలం రిటైల్ స్థలం మాత్రమే కాదు, ఇది మీ పెయింటింగ్ అవసరాలకు ఒక అనుభవ కేంద్రం. అత్యాధునిక సాంకేతికత నుంచి స్థానికంగా ప్రేరణ పొందిన షేడ్ ప్యాలెట్‌ల వరకు, వినియోగదారులు, నిపుణులు అన్వేషించేందుకు, ప్రయోగాలు చేయడానికి, వ్యక్తీకరించడానికి మేము ఒక స్థలాన్ని సృష్టిస్తున్నాము. భారతదేశం పెయింట్‌లతో నిమగ్నమయ్యే విధానాన్ని మార్చడానికి, పెయింటింగ్ ప్రయాణాన్ని మరింత వ్యక్తిగతీకరించేందుకు, లీనమయ్యేలా మరియు స్ఫూర్తిదాయకంగా మార్చడానికి మా నిబద్ధతను ఈ స్టూడియో ప్రతిబింబిస్తుంది" అని వివరించారు.

ప్రతి బిర్లా ఓపస్ పెయింట్ స్టూడియో ఆర్కిటెక్ట్‌లు మరియు ఇంటీరియర్ డిజైనర్‌లకు కేంద్రంగా పనిచేస్తుంది. వారి కోసం ప్రత్యేకమైన వర్క్‌స్పేస్‌తో వనరులు, నమూనాలు, నిపుణుల మద్దతుతో నిపుణులు సులభంగా సహకరించేందుకు, సృష్టించడానికి వీలు కల్పిస్తుంది. అనుభవ కేంద్రాలు మా పెయింట్ క్రాఫ్ట్ పెయింటింగ్ సేవ ద్వారా పెయింటింగ్ సేవలను కూడా అందిస్తాయి. అదే విధంగా, ప్రతి పెయింట్ స్టూడియో స్థానిక సంస్కృతి, వారసత్వం మరియు ఆర్కిటెక్చర్ నుంచి ప్రేరణ పొందిన షేడ్స్‌ను కూడా కలిగి ఉంటుంది.

బిర్లా ఓపస్ పెయింట్ స్టూడియో చిరునామా: సర్వే నం.129, రెనాల్ట్, 35/%ఖ%1, రోడ్ నం. 12, ఆనంద్ బంజారా కాలనీ, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ 500034

## బెర్క్‌షైర్‌తో 60 ఏళ్ల బంధాన్ని వీడనున్న వారెన్ బఫెట్.. తదుపరి సీఈవోగా గ్రెగ్ అబెల్..!



ప్రపంచ దిగ్గజ బిజినెస్ మ్యాన్ వారెన్ బఫెట్ ) బెర్క్‌షైర్ హాత్‌వే సీఈవో పదవిని త్వరలో వీడనున్నారు. ఈ మేరకు ఆయన తన రిటైర్మెంట్ ప్రణాళికలను ప్రకటించారు. 2025 ఏడాది చివరికల్లా బెర్క్‌షైర్ సీఈవో పదవి నుంచి వైదొలుగుతానని శనివారం జరిగిన వార్షిక వాటాదారుల సమావేశంలో ఆయన వెల్లడించారు. తన రెండో కుమారుడు హువర్డ్ బఫెట్ కంపెనీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపడతారని గ్రెగ్ అబెల్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తారని ప్రకటించారు.

తన పదవీ విరమణ, గ్రెగ్‌ను చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమించాలనే నిర్ణయాలు తన కుటుంసభ్యులకు తప్ప గ్రెగ్‌కు కూడా తెలియవని బఫెట్ చెప్పారు. బెర్క్‌షైర్ హాత్‌వేను నడిపించడానికి అబెల్ సరిపోతారని చాలామంది పెట్టుబడిదారులు నమ్ముతున్నప్పటికీ, అతడు పెట్టుబడులను ఎలా డీల్ చేయగలడనే అనుమానాలను పలువురు లేవనెత్తారని అన్నారు. అయితే అతడి పనితీరుపై తనకు నమ్మకం ఉందని, తన సంపదను కంపెనీలో పెట్టుబడిగా ఉంచుతానని బఫెట్ హామీ ఇచ్చారు.

తాను సీఈవోగా ఉన్నప్పటి కంటే గ్రెగ్ సీఈవోగా ఉన్నప్పుడు అతడి నేతృత్వంలో బెర్క్‌షైర్‌లో అవకాశాలు మెరుగ్గా ఉంటాయని తాను నమ్ముతున్నానని బఫెట్ చెప్పారు.

## 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సింగరేణి సీఎండీ బలరామ్




హైదరాబాద్, మే 3 ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 160 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తిచేయాలని సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ సంస్థ అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది తొలి మూడు నెలలు ఉత్పత్తికి అత్యంత అనుకూలంకావడంతో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రోజుకు 1,200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ (ఓబీ) ను తొలగించాలని అన్ని ఏరియాల జీఎంలను ఆదేశించారు. గతేడాది ఏప్రిల్ నెలలో 5.66 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా చేయగా, ఈసారికిగాను 5.81 మిలియన్ టన్నులు (2.7శాతం వృద్ధి) నమోదుచేశామన్నారు. మహిళా ఉద్యోగులను పెంచేందుకు ఓపెన్‌కాస్టు, భూగర్భ గనిని వారికి కేటాయించి, ఒక షిఫ్టును వారితోనే నడపాలని ఆయన సూచించారు.

## ఎస్బీఐలో 18 వేల ఉద్యోగాలు బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి వెల్లడి



న్యూఢిల్లీ, మే 3: దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) భారీ స్థాయిలో ఉద్యోగులను నియమించుకోవడానికి సిద్ధమైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 18 వేల మంది సిబ్బందిని నియమించుకోనున్నట్టు బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి తెలిపారు.

ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2025-26 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 18 వేల మంది సిబ్బందిని రిక్రూట్ చేసుకోనున్నట్టు, వీరిలో 13,400 మంది క్లరికల్ కాగా, మరో 3 వేల మంది ప్రొబెషనరీ ఆఫీసర్లు, 1,600 మంది స్పెషలిస్ట్ ఆఫీసర్ స్థాయి సిబ్బందని పేర్కొన్నారు.

ఈ నూతన ఆర్థిక సంవత్సరంలోనూ నికర వడ్డీ మార్జిన్లు మరింత తగ్గుముఖం పట్టే అవకాశాలున్నాయని, రిజర్వుబ్యాంక్ ఇటీవల తగ్గించిన వడ్డీరేట్లే కారణమన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో బ్యాంక్ నికర లాభం 10 శాతం తగ్గి రూ.18,643 కోట్లకు పరిమితమవగా, ఆదాయం రూ.1,43,876 కోట్లకు చేరుకున్నట్టు వెల్లడించింది.

## ఈ పోస్టల్ స్కీమ్స్‌లో చేరడం ఇక మరింత సులువు.. డిజిటల్ పద్ధతిలో ఖాతా తెరిచే సదుపాయం




వివిధ రకాల పోస్టాఫీస్ పథకాల్లో చేరే ప్రక్రియను భారత తపాలా శాఖ మరింత సులభతరం చేసింది. మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ (%వీ×ూ%), టైమ్ డిపాజిట్, కిసాన్ వికాస్ పత్ర (%ఖవూ%), నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (%చీూజ%) లాంటి ఖాతాలను పూర్తి డిజిటల్ పద్ధతిలో తెరిచే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. కేవలం ఆధార్ బయోమెట్రిక్ ద్వారా ఆయా ఖాతాలు సులువుగా తెరిచే వెసులుబాటును కల్పించింది. పేపర్ వర్క్ అవసరాన్ని పూర్తిగా తప్పించింది.

పోస్టాఫీసు సేవింగ్స్ ఖాతా తెరవడానికి తపాలాశాఖ ఈ ఏడాది జనవరి నుంచి ఆధార్ బేస్డ్ ఈ-కేవైసీ విధానాన్ని అనుసరిస్తోంది. ఏప్రిల్ 24 నుంచి దీన్ని మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ టైమ్ డిపాజిట్ ), కిసాన్ వికాస్ పత్ర నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (%చీూజ%) లాంటి పాపులర్ పథకాలకు విస్తరించింది. ఈ మేరకు తాజాగా ఓ సర్క్యులర్ జారీ చేసింది. పోస్టాఫీస్ కార్యాలయాల్లో ఆయా ఖాతాలన్నీ ఆధార్ ఈకేవైసీ సాయంతో సులువుగా తెరవవచ్చని పేర్కొన్నది.

పైన పేర్కొన్న పోస్టాఫీస్ ఖాతాల్లో ఏదైనా తెరవాలంటే ఇప్పుడు డిపాజిట్ వోచర్, ఫిజికల్ ఫారాలు నింపాల్సి ఉంటుంది. ఇక నుంచి ఆ అవసరం ఉండదు. పూర్తిగా డిజిటల్ విధానంలో ఖాతా తెరువనున్నారు. అయితే కొత్తపద్ధతితోపాటు పాత పద్ధతిని కూడా అందుబాటులో ఉంచనున్నారు. కావాలనుకున్న వాళ్లు పేపర్ వర్క్‌తో కూడా ఖాతాను తెరవచ్చు. డిజిటల్ పద్ధతిలో ఖాతా తెరవడానికి వెళ్లినప్పుడు పోస్టల్ అసిస్టెంట్ తొలుత డిపాజిటర్ నుంచి బయోమెట్రిక్ వివరాలు సేకరిస్తారు.

తర్వాత పేరు, స్కీమ్ టైప్, డిపాజిట్ మొత్తం లాంటి వివరాలు నమోదు చేస్తారు. వివరాలన్నీ ధ్రువీకరించుకున్నాక తుది సబ్మిషన్ కోసం మరోసారి ఖాతాదారు నుంచి బయోమెట్రిక్ వివరాలు సేకరిస్తారు. దాంతో లావాదేవీ పూర్తవుతుంది. డిపాజిట్ ఫారం నింపాల్సిన అవసరం రాదు. వివరాల నమోదు ప్రక్రియలో ఆధార్‌లోని తొలి 8 నంబర్లను పోస్టల్ సిబ్బంది మాస్క్ చేస్తారు. చివరి నాలుగు నంబర్లను సేకరిస్తారు. కాబట్టి భద్రతపై కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

# యుద్ధం వస్తే 4 రోజుల్లో పాకిస్థాన్ వద్ద మందుగుండు ఖాళీ!

**పాకిస్తాన్ సైన్యంలో తీవ్రంగా తగ్గిన శతఘ్ని ఆయుధ నిల్వలు.**

**భారత్‌తో యుద్ధం వస్తే కేవలం 4 రోజులు (96 గంటలు) మాత్రమే పోరాడే సామర్థ్యం**

**ఉక్రెయిన్‌కు మందుగుండు ఎగుమతి చేయడంతో పాక్ కు ఈ దుస్థితి**

**తగ్గిన నిల్వలతో పాక్ సైనిక వ్యూహాలపై, సంసిద్ధతపై తీవ్ర ప్రభావం**




పాకిస్తాన్ సైన్యం వద్ద శతఘ్ని ఆయుధాల (ఆర్టిలరీ) నిల్వలు అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోయాయని, ఒకవేళ భారత్‌తో పూర్తిస్థాయి యుద్ధం సంభవిస్తే కేవలం నాలుగు రోజులు మాత్రమే పోరాడగలిగే పరిస్థితి నెలకొందని ఏఎన్ఐ వార్తా సంస్థ నివేదించింది. ఈ పరిణామం పాకిస్తాన్ సైనిక సంసిద్ధతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది.

పాతబడిన ఆయుధ ఉత్పత్తి కేంద్రాలు, పెరుగుతున్న ప్రపంచ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి చేయలేకపోవడం, ఇటీవల ఉక్రెయిన్‌కు పెద్ద ఎత్తున ఆయుధాలను ఎగుమతి చేయడం వంటి కారణాల వల్ల పాకిస్తాన్ ఆయుధ కర్మాగారాలు నిల్వలను తిరిగి భర్తీ చేయడంలో విఫలమవుతున్నాయని సమాచారం. ముఖ్యంగా, అధిక తీవ్రతతో కూడిన పోరాటం జరిగితే, ప్రస్తుత నిల్వలు కేవలం 96 గంటలకు మాత్రమే సరిపోతాయని అంచనా వేస్తున్నారు.

%వీ%109 హెూవిట్జర్ ఫీల్డ్ గన్స్ కోసం అవసరమైన 155ఎంఎం శతఘ్ని గుళ్లు, %దీవీ%-21 రాకెట్ లాంచర్ల కోసం వాడే 122ఎంఎం రాకెట్ల కొరత కారణంగా సైన్యం రక్షణ సామర్థ్యాలు గణనీయంగా బలహీనపడ్డాయని తెలుస్తోంది.

ఈ ఆయుధ నిల్వల కొరత, పాకిస్తాన్ సైనిక సంసిద్ధతపై తీవ్ర ప్రభావం చూపుతోందని, ముఖ్యంగా భారత్ నుంచి ఎదురయ్యే దాడులను ప్రతిఘటించే సామర్థ్యాన్ని ఇది దెబ్బతీస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిస్థితిపై పాకిస్తాన్ సైనిక నాయకత్వంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందని, 2024 మే 2న జరిగిన ప్రత్యేక కార్ప్స్ కమాండర్ల సమావేశంలో కూడా ఈ విషయంపై చర్చించినట్లు సమాచారం. గతంలో మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఖమర్ జావేద్ బాజ్వా కూడా భారత్‌తో సుదీర్ఘకాలం పోరాడేందుకు పాకిస్తాన్‌కు తగినన్ని ఆయుధ నిల్వలు, ఆర్థిక స్థోమత లేవని వ్యాఖ్యానించడం గమనార్హం.

ఇప్పటికే పాకిస్తాన్ అధిక ద్రవ్యోల్బణం, పెరుగుతున్న అప్పులు, తగ్గుతున్న విదేశీ మారక నిల్వలు వంటి తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. ఈ ఆర్థిక సంక్షోభం సైనిక కార్యకలాపాలపై కూడా ప్రభావం చూపుతోంది. సైన్యానికి ఆహార సరఫరా తగ్గించడం, ఇంధన కొరత కారణంగా సైనిక విన్యాసాలను నిలిపివేయడం, వార్ గేమ్స్‌ను రద్దు చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

# జమ్మూకశ్మీర్ లో లోయలో పడిన సైనిక వాహనం.. ముగ్గురు జవాన్ల మృతి

**జమ్మూ కశ్మీర్ రాంబన్ జిల్లాలో ప్రమాదం**

**అదుపుతప్పి 700 అడుగుల లోయలో పడిన ట్రక్కు**

**ఘటనలో ముగ్గురు సైనిక సిబ్బంది అక్కడికక్కడే మృతి**

**జాతీయ రహదారి 44పై బ్యాటరీ చష్మా వద్ద దుర్ఘటన**




జమ్మూ కశ్మీర్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ముగ్గురు సైనిక సిబ్బంది ప్రయాణిస్తున్న ఆర్మీ వాహనం అదుపుతప్పి లోతైన లోయలో పడిపోవడంతో వారు దుర్మరణం పాలయ్యారు. ఈ దుర్ఘటన రాంబన్ జిల్లాలో ఆదివారం ఉదయం జరిగింది.

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, జమ్మూ నుంచి శ్రీనగర్‌కు వెళుతున్న సైనిక కాన్వాయ్‌లోని ఒక ట్రక్కు, జాతీయ రహదారి 44పై ప్రయాణిస్తోంది. ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో బ్యాటరీ చష్మా సమీపంలోకి రాగానే డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో ట్రక్కు రోడ్డు పక్కనే ఉన్న దాదాపు 700 అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లింది.

సమాచారం అందుకున్న వెంటనే సైన్యం, స్థానిక పోలీసులు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (%ాణ=ఖీ%) బృందాలు, స్థానిక వాలంటీర్లు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సంయుక్తంగా సహాయక చర్యలు చేపట్టారు. అయితే, లోయలో పడిన వాహనంలో ఉన్న ముగ్గురు సైనికులు అప్పటికే మరణించినట్లు గుర్తించారు. ప్రమాద తీవ్రతకు వాహనం పూర్తిగా నుజ్జునుజ్జయినట్లు అధికారులు తెలిపారు.మరణించిన వారిని సిపాయిలు అమిత్ కుమార్, సుజీత్ కుమార్, మన్ బహదూర్‌గా గుర్తించారు. వారి మృతదేహాలను లోయ నుంచి వెలికితీసే ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు.

ఇటీవలి కాలంలో జమ్మూ కశ్మీర్‌లోని ఈ ప్రాంతంలో ఇలాంటి ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తోంది. గత మార్చి నెలలో కూడా రాంబన్, రియాసి జిల్లాల్లో వేర్వేరు ఘటనల్లో వాహనాలు లోయల్లో పడి పలువురు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

# గార్డియన్ స్కూల్ లో అడ్మిషన్లు ప్రారంభం

**- పేద మధ్యతరగతి పిల్లలకు 50% ఫీజు రాయితీ తో విద్యాబోధన.**

**- ప్రైవేటు ఇంగ్లీష్ విద్యను పేద విద్యార్థులకు అందించడమే సాహితీ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం.**

**- తల్లిదండ్రులు హంగులు ఆర్భాటాలు చూసి మోసపోకండి.**



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మే 4** ప్రస్తుత పరిస్థితులలో ప్రవేటు పాఠశాలలు అధిక ఫీజుల దోపిడీ లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి క్రమంలో జమ్మికుంట కొత్తపల్లిలోని సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ తో పేద మధ్యతరగతి పిల్లలకి నాణ్యమైన ఇంగ్లీష్ విద్యను అందిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేదవాడు ప్రైవేట్ పాఠశాలలో చదవాలనేటువంటి కోరికను నెరవేర్చుటకు గార్డియన్ స్కూల్ నీ స్థాపించామని ఇట్టి సదవకాశాన్ని జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని అడ్మిషన్ల కోసం పాఠశాల కార్యాలయ ఫోన్ నెంబర్ ని (8121266344) సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అంకుష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆపరేషన్ 'కగార్' ఆగదు... మావోయిస్టులతో మాటల్లేవ్: తేల్చి చెప్పిన బండి సంజయ్

**మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

**ఆపరేషన్ కగార్‌పై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గదని స్పష్టీకరణ**

**తుపాకీ వీడితేనే మావోలతో చర్చలు సాధ్యమంటున్న తేల్చిచెప్పిన కేంద్రం**



దేశంలో మావోయిస్టుల ఏరివేతకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' ను నిలిపివేయాలంటూ కొన్ని రాజకీయ పక్షాలు, పౌర సమాజం నుంచి డిమాండ్లు వస్తున్న వేళ, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టులతో ఎలాంటి చర్చలు జరిపే ప్రసక్తే లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ఈ ఆపరేషన్‌పై స్పందించిన తర్వాత నెలకొన్న రాజకీయ చర్చల నేపథ్యంలో బండి సంజయ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

కరీంనగర్‌లోని కొత్తపల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్ కుమార్, ఆపరేషన్ కగార్ మరియు మావోయిస్టులతో చర్చల అంశంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశారు. "తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టుకున్నవాళ్లతో చర్చలు ఉండవు. వారితో మాటలు లేవు... మాట్లాడుకోవడాలు లేవు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. మావోయిస్టులను చట్టవిరుద్ధ సంస్థగా ప్రకటించిందే కాంగ్రెస్ పార్టీ అని ఆయన గుర్తు చేశారు.

నక్సల్స్ హింసాత్మక చర్యల వల్ల ఎంతో మంది రాజకీయ నాయకులు, అమాయక గిరిజనులు ప్రాణాలు కోల్పోయారని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. "కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ సహా ఎన్నో పార్టీల నేతలను మందుపాతరలు పెట్టి చంపారు. అమాయక గిరిజనులను ఇన్‌ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మావోయిస్టులు తీరని శోకాన్ని మిగిల్చారు" అని ఆయన తెలిపారు. ఆయుధాలు వీడితే తప్ప మావోయిస్టులతో చర్చలు జరపబోమని ఆయన తేల్చిచెప్పారు.

కొన్ని రాజకీయ పక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీ పడుతున్నాయని బండి సంజయ్ ఆరోపించారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ఇలాంటి అంశాలను తెరపైకి తెస్తోందని విమర్శించారు. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదని హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్‌డీఎస్ఏ (%చీణూూ%) నివేదిక ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేంద్రానికి లేఖ రాయనున్నారన్న వార్తల నేపథ్యంలో, బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. మావోయిస్టుల విషయంలో కేంద్రం కఠినంగానే వ్యవహరిస్తుందని, చర్చలకు ఆస్కారం లేదని ఆయన వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతోంది.


# హడలిపోతున్న దాయాది దేశం... భారత వాయుసేన దాడి చేస్తుందేమోనన్న పాక్ మంత్రి

**36 గంటల్లో భారత్ దాడి చేస్తుందని ఇటీవల వ్యాఖ్యానించిన పాక్ రక్షణ మంత్రి**

**తాజాగా భారత వాయుసేన దాడి చేస్తుందంటూ వ్యాఖ్యలు**

**భారత రఫేల్ యుద్ధ విమానాలను అడ్డుకున్నామని వెల్లడి**

**భారత్‌తో భవిష్యత్తులో ఘర్షణలు పెరుగుతాయన్న అంచనా**




పహల్గామ్ టెర్రర్ అటాక్ తర్వాత భారత్ తమపై ఏ క్షణంలో ప్రతీకార దాడులు చేస్తుందోనన్న భయం పాకిస్థాన్ నేతల్లో కనిపిస్తోంది. గత కొన్నిరోజులుగా పాక్ మంత్రులు, మాజీ మంత్రులు, ఇతర నేతలు చేస్తున్న వ్యాఖ్యలే అందుకు నిదర్శనం. భారత్ తమపై 36 గంటల్లో దాడి చేయనుందంటూ కొద్ది రోజుల క్రితం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, తాజాగా మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేశారు. ఆ గడువు ముగిసి నాలుగు రోజులు గడిచినా భారత్ నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో, ఆయన ఇప్పుడు కొత్త వాదనలను తెరపైకి తెచ్చారు. భారత్ వాయుసేన తమపై దాడి చేసే అవకాశాలున్నాయని తాజాగా అంచనా వేశారు.

పాకిస్థాన్‌కు చెందిన ఏఆర్‌వై న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. తమ గగనతలంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన భారత రఫేల్ యుద్ధ విమానాలను తమ వాయుసేన విజయవంతంగా అడ్డుకుందని చెప్పుకొచ్చారు. అయితే, ఈ ఘటన ఎప్పుడు, ఎక్కడ జరిగిందనే వివరాలను ఆయన వెల్లడించలేదు.

మరోవైపు, జియో న్యూస్ ఛానెల్‌తో మాట్లాడుతూ ఖవాజా ఆసిఫ్ మరింత తీవ్ర స్వరంతో హెచ్చరికలు జారీ చేశారు. సింధు నదిపై భారత్ ఏదైనా నిర్మాణం చేపట్టడానికి ప్రయత్నిస్తే, దానిని దాడి చేసి కూల్చివేస్తామని ఆయన బెదిరించారు. భారత్ అలాంటి ప్రయత్నాలు చేయడమే దురాక్రమణగా పరిగణిస్తామని పేర్కొన్నారు. "దౌర్జన్యం అంటే కేవలం తూటాలు పేల్చడం మాత్రమే కాదు, నీటిని ఆపడం, మళ్లించడం వంటివి కూడా దౌర్జన్యమే. అదే జరిగితే పాకిస్థాన్ ఆకలి చావులను చూడాల్సి వస్తుంది. వారు (భారత్) ఏదైనా నిర్మాణానికి ప్రయత్నిస్తే, పాక్ దానిని కూల్చేస్తుంది" అంటూ ఆసిఫ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

కాలక్రమేణా భారత్‌తో ఘర్షణలు పెరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని, తగ్గే సూచనలు కనిపించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను చక్కదిద్దేందుకు పలు దేశాలు ప్రయత్నాలు చేస్తున్నాయని కూడా ఆయన తెలిపారు.

గత నెల చివర్లో, భారత్‌లో జరిగిన సీసీఎస్ (క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ) సమావేశం అనంతరం, ఉగ్రవాదులపై చర్యలకు భారత సైన్యానికి పూర్తి అధికారాలు లభించిన నేపథ్యంలో, ఖవాజా ఆసిఫ్ సంచలన ప్రకటన చేశారు. భారత్ 24 నుంచి 36 గంటల్లో తమపై సైనిక చర్య చేపట్టే అవకాశం ఉందని ఆయన పేర్కొనడం అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. అయితే, ఆయన చెప్పినట్లుగా ఎటువంటి దాడి జరగకపోవడంతో, తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# నీట్ పరీక్ష కేంద్రాలు తనిఖీ

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కూకట్పల్లి మండలంలో జేఎన్టీయూ కాలేజీ జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష నిర్వహణను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం పరిశీలించారు.పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు పనితీరును ప్రిన్సిపల్ రూమ్ నుండి పరిశీలించి ఏమైనా సమస్యలు ఉన్నాయని సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

# వర్ఫ్ బోర్డుల పారదర్శకత, జవాబుదారీతనం అవసరం : ఢిల్లీ హజ్ కమిటీ చైర్మన్

## ఖమ్మం ఏప్రిల్ అక్షర వీక్షణ సవరణ బిల్లు- 2004 ముక్కల సమాణ హక్కులను ఉల్లంఘిస్తోండన్న ఆరోపణలను

తిప్పికొడుతూ, ప్రతిపాదిత చట్టం వక్స్ బోర్డులకు చాలా అవసరమైన పారదర్శకత, జవాబుదారీతనం తెస్తుందని ఢిల్లీ హజ్ కమిటీ చైర్పర్సన్ కౌసర్ జహాన్ అన్నారు. గత సంవత్సరం ప్రవేశపెట్టిన ఈ బిల్లు ద్వైపాక్షిక సుద్ధతును తీసుకువచ్చే ప్రయత్నంలో పార్లమెంటరీ సంయుక్త కమిటీ సిఫార్సు చేయబడింది. ప్రతిపాదిత సవరణలు చర్చ బోర్డుల నియంత్రణలో ఉన్న ఆస్తులు ప్రకటన, నియంత్రణను క్రమబద్ధీకరిస్తాయని. ప్రభుత్వం పేర్కొంది. గాగా వివరాలు ఈ బిల్లును వ్యతిరేగిస్తూ మస్లిం హక్కులకు భంగం కలిగిస్తున్నాయని పేర్కొన్నాయి. “ఈ సవరణలు అవసరం లేదని కొందరు సముతూ ప్రభుత్వ ఉద్దేశాల గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారు కానీ పకి బోర్డు ఏర్పాటు వెనుక ఉద్దేశాలను బబబారతనం పాదదర్శకతతో పూర్తిగా (హిందడానికి ఈ మార్పులు అవసరం” అని శ్రీమతి కౌసర్ జహాన్ అన్నారు. “వక్స్ బోర్డును వెనుకబడిన ముస్లింల సహాయం కోసం ఏర్పాటు చేశారు. కానీ బార్య కొందరు స్వార్థనలు దర్వినియోగం చేస్తున్నారు. ఉదా: ఢిల్లీలో మాజీ చీఫ్ అమానతుల్లాఖాన్ ఇపదలు జీతాలు కూడా నెల్లించలేదు. ఇతని స్నేహితులు, బంధువుల నియానురాలు కూడా జరిగాయి” అని బిల్లును గట్టిగా సమర్థిస్తూ శ్రీమతి కౌసర్ జహాన్ అన్నారు. “వర్ఫ్ బోర్డ సారూప్య వ్యక్తుల క్ల సరుపుతున్నట్లు చాలా మంది భావన, కావున సరైన షత్రాలు గుర్తింపును నిర్ధారించని ఆస్తుల సర్వేయర్ కలెక్టర్ గారి నిర్దిష్ట పాత్ర అవసరం. పరిపాలన ప్రమేయంతో, సరైన విధానం అనుసరించండి పత్రాలు స నిర్వహించబడతాయి” అని అమె చెప్పారు. ఈ చ చేయడానికి జిల్లా కలెక్టర్ లేదా అతనీరే నామినేట్ చేయబడిన వ్యక్తి (డిప్యూర్ కలెక్టర్ స్థాయి కంటే తక్కువ కాని) అధికారం కలిగి ఉంటారని ప్రతిపాదిస్తుంది. ఈ బిల్లు కేంద్రీకృత పోర్టల్ వ ఆస్తిని నమోదు చేయడానికి, మున్నవేతర మహిళా సభ్యులతో సహా కౌన్సిల్, రాష్ట్ర వర్క్ బోర్డ్ విస్తృత ఆధాంత కూర్పు, అలాగే రెవిన్యూ చట్టాల ప్రకారం ఇమ్యుటేషన్ కోసం వివరణాత్మక విధానాన్ని వివరిస్తుంది. ఏదైనా శక్తిని శక్తిగా వర్గీకరించే ముందు సంబంధిత అందరికీ తెలియజేయబడుతుంది.

## త్వరితగతిన ధాన్యం తరలించాలి

### కొనుగోలు కేంద్రాల పరిశీలనలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ నియోజకవర్గం ప్రతినిధి మే4(ప్రజాబలం)**మెదక్ జిల్లా:హవేలీ ఘనాపూర్/కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.,హవేలీ ఘనాపూర్ మండలంలోని కుచాన్ పల్లి గ్రామంలో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం పరిశీలించారు,ముందుగా రీజిస్టర్లు పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు రైతులతో మాట్లాడటంతో పాటు కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సేవలు, ఇతర సౌకర్యాలు, సేవలపై ఆరా తీశారు. ప్రధానంగా రైతులకు అందుతున్న మద్దతుపై అడిగి తెలుసుకున్నారు. . కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని జాగ్రత్తగా తడవకుండా కింద, పైన టార్పలిన్ కప్పాలనినిర్వాహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. రైతులు తమ పంటలను సులభంగా విక్రయించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని తెలిపారు..రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు



**మెదక్ నియోజకవర్గం ప్రతినిధి మే 4(ప్రజాబలం)**మెదక్ జిల్లా:మెదక్/ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు,ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, ఓపీ రిజిస్టర్ లను, ఔషధాల నిల్వల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అలాగే వైద్య సిబ్బందితో మాట్లాడి, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజల వైద్య సేవల నిమిత్తం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తారని ప్రజలకు వైద్యులు, నర్సులు ప్రతిరోజూ అందుబాటులో ఉండాలని సూచించారు.ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వేసవి దృష్ట్యా దవాఖానాలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు.సాధారణ ప్రసవాలను మరింతగా పెంచాలని, ఆరోగ్య కేంద్రంలో, అలాగే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలు వడదెబ్బకు గురికాకుండా విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు,ఈ పరిశీలనలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మెదక్ లో ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్షా..

### బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఐపియస్



**ప్రజాబలం మెదక్ నియోజకవర్గం రిపోర్టర్ మే4/**మెదక్ లో జరిగిన నీట్ (యుజి) పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ తెలియజేశారు. జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రంను సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పర్యాయవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నీట్ పరీక్ష రాయడానికి వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉదయం నుండే ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందిని, అదే విధంగా పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సెంటర్ వద్ద సిబ్బందితో కట్టుదిట్టమైన పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.పరీక్షా ముగిసి, పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూమ్ చేరే వరకు పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తును నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ఉన్నతధికారి పాల్గొన్నారు.





ప్రాచీన భారత ఋషుల గొప్ప చరిత్రలో మహర్షి భగీరథుని స్థానం ప్రత్యేకమైనది. ఆయన మహాతపస్విగా, ప్రజల క్షేమం కోసం గంగా నదిని భూలోకానికి తీసుకురావడంలో చేసిన అశ్రాంత ప్రయాసల ఫలితంగా ఆయన పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. మహర్షి భగీరథ నిశ్చల సంకల్పానికి ప్రతీకగా నిలిచిన వ్యక్తిత్వం, ప్రతి పౌరునికీ స్ఫూర్తిదాయకం.

ఈ సందర్భంగా ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ జయంతి నిర్వహించారు. స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ముఖ్య అథిగా పాల్గొని భగీరథ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహర్షి భగీరథ సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహర్షి భగీరథ సేవా దృక్పథం మరియు ప్రజల పట్ల ఉన్న బాధ్యతా భావాన్ని మన జీవితాల్లో అలవర్చుకోవాలని సూచించారు. మహర్షి భగీరథ ఆశయాలను నేటి సమాజంలో అమలుపరచుకోవడమే ఆయనకు నిజమైన నివాళి అని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కిరణ్, సగర సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి, సగర సంఘం మహిళ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి సత్యవతి కృష్ణ, సగర యువజన సంఘము జిల్లా అధ్యక్షులు హేమంత్, బిసి సంఘము బాధ్యులు సత్యనారాయణ,కార్యాలయ సిబ్బంది మరియు వివిధ కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకులకు తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలి.

### పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనం విడుదల చేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీకి వినతి



**నాగర్ కర్నూల్ ప్రతినిధి మే 4(ప్రజాబలం)**నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 436 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 12 సంవత్సరాలుగా 1654 మంది అతిధి అధ్యాపకులుగా పనిచేస్తున్నారని తక్షణమే వారికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాన్ని విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అతిధి అధ్యపక సంఘం నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ ఆదివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారికి విన్నవించారు. అనంతరం నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల రాజేష్ రెడ్డి గారికి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యల్ని సీఎం దృష్టికి తీసుకెళ్తా అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సానుకూలంగా స్పందించి వారు మాట్లాడుతూ మీ సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, మీకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. అనంతరం అతిథి ఆధ్యాపక సంఘం జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రామీణ పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చాలీ చాలని వేతనాలతో పనిచేస్తూ ఇతర ఉద్యోగులతో సరిసమానంగా మేము కూడా పని చేస్తున్నప్పటికి డిసెంబర్ నుంచి మార్చి వరకు వేతనాలు పెండింగ్లో ఉన్నాయి,వాటిని వెంటనే విడుదల చేస్తూ మరియు రెగ్యులర్ అధ్యాపకుల వల్ల డిస్టర్బ్ అయిన అతిథి అధ్యాపకులకు అడ్జస్ట్మెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మొన్న విడుదలైనా ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉన్నత ఫలితాలను సాధించేందుకు సాధారణ విద్యార్థుల సైతం అద్భుత ఫలితాలు సాధించేందుకు అహర్నిశలుగా శ్రమించామని అన్నారు. అతిథి అధ్యాపకుల బ్రతుకులు అధ్వానంగా మారాయని, కుటుంబాన్ని పోషించుకోలేక, ఉద్యోగం ఉంటుందో పోతుందో, అనే సందిగ్ధంలో సతమతమవుతూ అరచేతుల్లో ప్రాణాన్ని పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ దినసరి కూలీలుగా కాలం వెళ్ళదీయాల్సిన దీన దుస్థితి తలచిందన్నారు.ప్రధానంగా ప్రస్తుతం మమ్మల్ని వెంటాడుతున్న రెండు సమస్యలు తక్షణమే పరిష్కరించగలరు. అధ్యాపకుల నియామకము తో డిస్టర్బ్ అయ్యే వారిని సీనియారిటీ ప్రకారము మల్టీ జోనల్ ప్రకారం అడ్జస్ట్మెంట్ చేయడం.డిసెంబర్ నుంచి మార్చి వరకు పెండింగ్లో వున్న 04 నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలి.ఇప్పటికైనా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 1654 మంది అతిథి ఆధ్యాపకులను యధావిధిగా కొనసాగింపు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు,ఈ కార్యక్రమంలో అతిథి అధ్యాపక సంఘం జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ, ఐదో మహిళా సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందికొండ గీత తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించినా కొమ్మిడి రాకేష్ రెడ్డి



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మే 4** వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామానికి చెందిన శ్యాంసుందర్ రెడ్డి, దక్షిణమూర్తి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న యువ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి. మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, మాజీ అధ్యక్షుడు నల్ల కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, మద్దుల ప్రశాంత్, శ్రీపాల్ రెడ్డి, సమ్మిరెడ్డి,కిరణ్, విజయ్, అనంతరెడ్డి, శ్రావణ్, రాజు తదితరులతో కలిసి మృతుల కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు.

# పెగ్గు పడ్డాకే దినచర్య

మినీ భార్లను తలపిస్తున్న బెల్ట్ షాపులు

ఏరులై పారుతున్న అక్రమ మద్యం

ఏటా మృత్యువాత పడుతున్న సామాన్య జనం



అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 4 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని పలు మండలాల గ్రామాలలో ఉదయం 6 గంటలకే బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయి. ఉదయం టీ కాపీలతో మొదలు పెట్టవలసిన దినచర్య ఉత్తర్ పెగ్గులతో మొదలు పెడుతున్నారు. రేవంత్ రెడ్డి. ప్రభుత్వం బెల్ట్ షాపులపై ఉక్కు పాదం మోపుతామన్న విషయాన్ని. ఎక్సైజ్ శాఖ. అధికారులు మరిచిపోయారా. లేక మామూళ్ల మత్తులో మునిగి పట్టించుకోకుండా వదిలేస్తున్నారా.అర్థం కాని పరిస్థితి, బెల్ట్ షాపు నిర్వాహకుడు. సైతం ఒక క్వార్టర్ కు పది రూపాయలు, అధికంగా కట్టి తీసుకొస్తున్నాం. ఏదైనా ఉంటే. ఎక్సైజ్ శాఖ అధికారులు. వైన్ షాప్ నిర్వాహకులు. చూసుకుంటారు. మాకేం భయం లేదు అన్నట్టు నిర్వహిస్తున్నారు. ప్రజలు పొద్దస్తమానం కష్టపడి సంపాదించిన సొమ్మును బెల్ట్ షాపులకు దారపోస్తున్నారు. దీంతో వారి కుటుంబాల్లో గొడవలు పడుతూ. కుటుంబ పోషణ భారమై ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులకు,గురవుతున్నారు, గ్రామాలలో బెల్ట్ షాపులు నడిపిస్తే బెల్ట్ షాపుల యజమానులపై అధికారులు ఏ ఒక్కరిపై చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. ఎందుకంటే బెల్ట్ షాపుల యజమానులు ఇటు పోలీసులకు. అటు ఎక్సైజ్ అధికారులకు. పెద్ద మొత్తంలో మామూళ్లు ఇస్తున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయి, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి. తమ కుటుంబాలలో వెలుగులు నింపాలని,నియోజకవర్గంలోని, వివిధ మండలాల గ్రామాల ప్రజలు ముఖ్యంగా మహిళలు అధికారులను కోరుతున్నారు....

# గద్దర్ అన్న ఐకాన్ అవార్డు అందుకున్న అంతడుపుల నాగరాజు




ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మే 4:మలి దశ తెలంగాణ ఉద్యమంలో తమ ఆట పాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసిన ప్రజా కవులను కళాకారులను గుర్తించి సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవ సంస్థ ఆధ్వర్యంలో శనివారం బిర్లా ప్లానెటోరియం లోని భాస్కర ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో మందమర్రికి చెందిన తెలంగాణ ధూమ్ ధామ్ ఫౌండర్ అంతడుపుల నాగరాజు గద్దర్ అన్న ఐకాన్ అవార్డు 2025 ని అందుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్, నిర్వాహకురాలు ఉపద్రష్ట అరుణ అలేఖ్య ల చేతుల మీదుగా అందించారు. ఈసందర్భంగా అవార్డ్ అందుకున్న అంతడుపుల నాగరాజు మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్




ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మే 4:మంచిర్యాల జిల్లా సిపిఐ సమితి సమావేశం మందమర్రి సి.ఈ.ఆర్ క్లబ్ లో జిల్లా సమితి సభ్యులు సలెంద్ర సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో పట్టణ, మండల మహాసభ లు పూర్తి చేయాలని కోరారు. జూన్ 21-22 తేదీలలో జిల్లా మహాసభలు పూర్తి చేయాలని కోరారు. ఆగస్టు19 - 21 న సిపిఐ రాష్ట్ర మహాసభలు మేడ్చల్ లో జరుగుతాయని తెలిపారు. సెపెంబర్ 21- 25 న జాతీయ మహాసభలు పంజాబ్ రాష్ట్రం చండీగఢ్ లో జరుగుతాయని వివరించారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు లను ఎరిపారేస్తామని బీస్మించుకోవడం మానుకోవాలన్నారు. మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని చేసిన ప్రకటనను స్వాగతించి శాంతి చర్చలు జరపాలనీ కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, రేషన్ (ఎఫ్ ఎస్ సి) కార్డులు, గృహ జ్యోతి పథకం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకం కూడా అదే పరిస్థితి ఉందని ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు, మిట్టపల్లి వెంకట స్వామి, జోగుల మల్లయ్య, లింగం రవి, మిట్టపల్లి శ్రీనివాస్, ముస్కే సమ్మయ్య, ఎస్. కె బాజిసైద, దుర్గరాజ్, మేదరీ దేవవరం, బొంతల లక్ష్మీనారాయణ, ఆడెపు రాజమొగిలి, పేర్క రాజేశం లు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద పడి గాపులు కాస్తున్న రైతులు

## కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించని సంబంధిత అధికారులు



అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 4 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాలలో ప్రారంభించిన వారి కొనుగోలు కేంద్రాలలో, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను, ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే, ధాన్యం కొనుగోలు నిర్వాహకులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని పలు గ్రామాల ప్రజలు అడుగుతున్నారు, తాము ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కాపాడుకోవడానికి నిద్రాహారాలు మాని కరెంటు ప్రాబ్లం వల్ల తమ పంట పొలంలోని బోరు బావుల వద్దనే ఉండి పంటను కాపాడుకున్నప్పటికీ వరి పైరు పొట్ట దశకు వచ్చేటప్పటికి మండుతున్న ఎండలకు భూగర్భ జలాలు అడుగంటిపోయి పంటలకు నీరు అందక ఉన్న దానిని కాపాడు కొన్న, పంట కోతకు వచ్చే దశలో, అకాల వర్షాలకు పంట నష్టపోయిన మిగిలి ఉన్న పైరును రైతులు వరి కోత యంత్రాల ద్వారా వరి పైరును కోఇంచి ధాన్యాన్ని ఆరబోసుకొని వరి కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకొని వస్తే, వారు సమయానికి తూకం వేయక వారి ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారని, రైతుల పట్ల ఏ ఒక్క అధికారి స్పందించిన పాపాన పోలేదని, రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మా సమస్యను పరిష్కరించి మేము ఆరబోసుకున్న ధాన్యాన్ని సమయానికి తూకం వేయించాలని, లేనియెడల భారీ మొత్తంలో రైతులమంత ఏకమై జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు, పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు, దీనిపై వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారులు స్పందించి, రైతులకు తగిన న్యాయం చేయాలని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు..



# నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

## -చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి





ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మే 4:ంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని భీమారం మండలంలోని బూరుగుపల్లి, నర్సింగాపూర్, కాజుపల్లి, గ్రామాల్లో ఇటీవలే కురిసిన వర్షాలకు పంట నష్ట పరిసర ప్రాంతాలను ఆదివారం చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పరిశీలించి నష్టపోయిన కుటుంబాలను పరామర్శించారు. అనంతరం చెన్నూర్ మండలంలోనీ ఒత్కుల పల్లె గ్రామంలో 3కోట్ల 55 లక్షల రూపాయల నిధులతో బీటీ రోడ్డు, వంతెనకు దుబ్బపల్లె గ్రామంలో 3 కోట్ల రూపాయల నిధులతో జెడ్పీ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు సాగుతున్నాయన్నారు. చెన్నూర్ నియోజకవర్గాన్ని గత ప్రభుత్వం అభివృద్ధి చేయకుండా వదిలేసిందన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు రోడ్లు వేసి కనెక్టివిటీనీ కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు 500 బోనస్ ను ప్రతీ ఒక్క రైతు ఖాతాలో వేసిందన్నారు. ప్రతీ ఇంటికి గ్యాస్ కనెక్షన్ ఉన్నవారికి 500ల రూపాయల సబ్సిడీని అందిస్తుందన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని చెప్పి మోసం చేసిందని దుయ్య బట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు మంజూరు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు డబుల్ వెరిఫికేషన్ చేసిన తరువాతనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గ్యాస్ సబ్సిడీ రాని వారు స్థానిక నాయకులను కలిసి లింక్ చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర సైబర్ క్రైమ్ అడిషనల్ ఎస్పీ చంద్రకాంత్.




వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), ప్రముఖ శైవ క్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర సైబర్ క్రైమ్ అడిషనల్ ఎస్పీ చంద్రకాంత్ తన కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకొని, కోడే మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మంటపంలో ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వచనం చేసి, స్వామి వారి తీర్థ ప్రసాదలను అందజేశారు.

## మల్కపేట రిజర్వాయర్ కుడికాలువకు నీటి విడుదల.

**జిల్లాలో సాగునీరు ఇబ్బందులు దూరం చేసే అందుకే పనులు.**
**రైతన్నల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.**
**ధాన్యం కొనుగోళ్ళు, తూకం తదితర అంశాలపై అన్నదాతలు ఆలోచన చేయాలి.**
**వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**
**హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.**







**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట, ( ప్రజాబలం ),** రైతన్నల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. కోనరావుపేట మండలం మల్కపేటలోని, మల్కపేట రిజర్వాయర్ కుడి కాల్వ ద్వారా నీటిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆదివారం నీటిని విడుదల చేశారు.

అనంతరం సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కుడి కాల్వకు నీటిని విడుదల చేయడం జరిగిందని వెల్లడించారు.

మల్కపేట రిజర్వాయర్ కుడి కాల్వ ద్వారా వేములవాడ నియోజకవర్గంలోని 12 గ్రామాలకు సాగునీరు అందనుందని విప్ వెల్లడించారు. ప్యాకేజీ లైన్ లో భాగంగా మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా కోనరావుపేట మండలం మల్కపేట, కనగర్తి, నాగారం, పల్లిమక్త, సుద్దాల, రామన్నపేట, మంగళపల్లి గ్రామాలకు, అలాగే వేములవాడ మండలం మారుపాక వరకు నీటిని విడుదల చేశామని తెలిపారు. మల్కపేట కుడికాలువకు 250 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని, దాదాపు 8 వేల ఎకరాలకు సాగునీరు, అలాగే ఆయా గ్రామాలకు తాగునీరు అందుతుందని ఆయన వెల్లడించారు.

పది సంవత్సరాలుగా పడావు పడ్డా కాల్వ పనులను పూర్తి కేసి అందులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగింది అని తెలిపారు. రైతులకు సాగునీరు అందించే లక్ష్యంతో మంత్రులతో మాట్లాడి ఎల్లారెడ్డిపేట వరకు రైతన్నలకు నీటిని విడుదల చేయడం జరిగింది అని వివరించారు.

ఆరోజు మెయిన్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసి అక్కపల్లి, బుగ్గ రాజేశ్వర తండా, ఆల్ మాస్పూర్, రాజన్నపేట, దేవుని గుడి తండా, గొల్లపల్లి, తిమ్మాపూర్ వరకు నీటిని విడుదల చేయడం జరిగింది అని చెప్పారు. సుమారు 5000 ఎకరాలకు సాగునీరు విడుదల చేయడం జరిగిందని విప్ శ్రీనివాస్ గుర్తు చేశారు. ఎక్కడ ఇబ్బంది ఉన్న దాన్ని తీర్చే బాధ్యత తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందజేసి కాల్వ పనులు ప్రారంభం చేసి నీటిని విడుదల చేశామని తెలిపా రు. ఎడమ కాలువ కోసం ఇప్పటికి వరకు 70 ఎకరాలు భూమిని సేకరించడం జరిగిందని, మరో 70 ఎకరాల భూ సేకరణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

గతంలో ఉన్న బకాయిలను కూడా చెల్లించడం జరిగిందని ఆది శ్రీనివాస్ వెల్లడించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ధనిక, పేద తేడా లేకుండా మేనిఫెస్టోలో చెప్పుకున్న విధంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే మల్కపేట రామాలయం వరకు 90 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఆది శ్రీనివాస్ తెలిపారు.

ధాన్యం కొనుగోలు ఆందోళన చేసిన వారు తెలుసుకోవాలి..

ఇటీవల కొందరు వరి ధాన్యం కొనుగోలు పై ఆందోళనలు చేశారని, వారు ఒక విషయం తెలుసుకోవాలని సూచించారు. సిరిసిల్ల జిల్లాలో యాసంగి మే 1 నాటికి 2021-22 లో 23 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారని,2022-23 లో 9,424 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని వెల్లడించారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత2023-24 లో 67,520 మెట్రిక్ టన్నులు, ఈ సీజన్లో ఈ ఏడాది నిన్నటి వరకు 72,484 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశామని విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఒక రైతు తో మాట్లాడితే గతంలో ఏ విధంగా మోసం చేశారో చెప్పారని వివరించారు. తాలు తప్ప పేరుతో రైతులను మోసం చేసి సంచికి 44 కిలోలు జోకి రైతులను నిలువునా ముంచారని విమర్శించారు. రైస్ మిల్లర్లు, బ్యాంకు గ్యారంటీ ఇవ్వకుండా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని ఇంటర్మీడియట్ గోదాములు పెట్టి వడ్లను దిగుమతి చేసుకోవడం జరుగుతుందన్నారు.

ధర్మారం గ్రామంలో 4 మెగావాట్ల సోలార్ విద్యుత్ కేంద్రం.

మహిళా తల్లులను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 600 కోట్ల బ్యాంకు లింకేజీ చేయడం జరిగిందన్నారు. కోనరావుపేట మండలం ధర్మారం లో 4 మెగావాట్ల సోలార్ పవర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. ఇప్పటికే 30 లక్షల రూపాయలతో ఎలక్ట్రిక్ బస్సు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. మహిళలు ముందుకు వస్తే రైస్ మిల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

ధరణి చట్టంతో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని వాటిని పరిష్కరించేందుకు భూభారతి చట్టం అమలు చేయనున్నమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు కచ్చకాయల ఎల్లయ్య, రొండి రాజు, చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్ ప్రభాకర్, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి, ఈ ఈ కిషోర్, డి ఈ లు సత్యనారాయణ, వినోద్, శ్రీనివాస్, నీటిపారుదల శాఖ అధికారులు, డిఆర్డిఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కంకణబద్ధులై ఉన్నాం.

**వేములవాడ లో ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు సుందరీకరణ పనులు.**
**హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.**
**సుందరీకరణ పనులకు శంకుస్థాపన.**





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ నుండి చెక్ డ్యాం వరకు మిగిలిన బండ్ అభివృద్ధి, సుందరీకరణ పనులకు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదివారం రోజున శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తిప్పాపూర్ నుంచి మూల వాగు ఎడమవైపు 80 లక్షల రూపాయలతో సుందరీకరణ పనులను ప్రారంభం చేయడం జరిగిందన్నారు.

ఒక ఆహ్లాదకర మైన వాతావరణం కల్పించేందుకు నేడు శంకుస్థాపన చేయడం జరిగిందని వివరించారు. రాజన్న ఆలయ అభివృద్ధికి పెద్ద పీట వేసామని ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించామని తెలిపారు. శృంగేరి పీఠాధిపతి సలహాలు, సూచనల మేరకే పనులకు శ్రీకరం చుట్టామని తెలిపారు. రాజన్న గుడి చెరువులోకి మురుగునీరు కలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ను కుటుంబ సమేతంగా దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు జస్టిస్ మధుసూదన్ రావు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనార్థం వేములవాడకు విచ్చేసిన తెలంగాణ హైకోర్టు జస్టిస్ మధుసూదన్ రావు కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అటు తదుపరి న్యాయమూర్తి శ్రీ లక్ష్మీ గణపతి దర్శనం, స్వామి వారి దర్శనం మరియు అమ్మవార్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు అద్దాల మండపంలో ఆశీర్వచన ఏర్పాటు చేయగా, ఆలయ అర్చకులు మరియు వేద పండితులు జస్టిస్ మధుసూదన్ కు వేదొక్త ఆశీర్వచనం అందజేశారు. రాజన్న ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి బి. శ్రీనివాస్, జస్టిస్ మధుసూదన్ రావుకు శేష వస్త్రం కప్పి, లడ్డు ప్రసాదం అందజేశారు. ఆయన వెంట ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వాహణాధికారి జి. అశోక్, ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, నునుగొండ రాజేందర్, పురాణం వంశీ మోహన్, గొట్టం గిరిబాబు, మరియు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## నూతన దంపతులు రాహుల్ కార్తీక లను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మే 4** జమ్మికుంట పట్టణంలోని పివిఆర్ గార్డెన్స్ లో మాదాసు మొగిలి పుష్పలీల తనయుడు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు, మాల విద్యార్థి విభాగం రాష్ట్ర జేఏసీ చైర్మన్ హైకోర్టు అడ్వకేట్ మాదాసు రాహుల్ కార్తిక వివాహానికి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, గద్దర్ కొడుకు సూర్యం, గెల్లు శ్రీనివాస్ యాదవ్, మందల భాస్కర్, దామల్ల సారయ్య,నాగం కుమార్ స్వామి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## సంగారెడ్డి జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్షా



పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్. సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 4(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా/ఆదివారం నాడు సంగారెడ్డి జిల్లాలో జరిగిన నీట్ (యుజి) పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ తెలియజేశారు. జిల్లాలోని అన్నీ నీట్ (యుజి)-2025 పరీక్షా కేంద్రాలను సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పర్యాయవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నీట్ పరీక్ష రాయడానికి వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉదయం నుండే ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందిని, అదే విధంగా పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు




జరగకుండా ప్రతి సెంటర్ వద్ద ఎస్ఐ ర్యాంక్ అధికారి, సిబ్బందితో కట్టుదిట్టమైన పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలియజేశారు,ఇన్స్పెక్టర్స్, డియస్పీ స్థాయి అధికారులు నోడల్ అధికారి అదనపు.ఎస్పీ ఎ.సంజీవ రావ్ ఆద్వర్యంతో పరీక్షా ముగిసి, పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూమ్ చేరే వరకు పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తును నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు.

# పాకిస్తాన్ ప్రజలను తిరిగి పంపించేయాలి

## కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు చొరవ చూపాలి

## కాంగ్రెస్ ప్రభుత్వాల తీరు సిగ్గుచేటు

## బిజెపి నేత ఉమా మహేందర్




**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** పాకిస్తాన్ పౌరుల మీసాలు రద్దు చేసి వారిని వారి దేశానికి పంపించేందుకు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు చొరవ చూపడం లేదని బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్ విమర్శించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఉన్న పాకిస్తాన్ పౌరుల వీసాలు రద్దుచేసి వారిని తిరిగి పంపించేందుకు చర్యలు తీసుకుంటుంటే, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు మాత్రం చొరవ చూపడం లేదని ఉమా మహేందర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల తీరుకు నిరసనగా ఆదివారం నాడు హైదరాబాద్ పాతబస్తీలోని చార్మినార్ నుంచి గుల్జార్ హౌస్ వరకు బిజెపి ఆధ్వర్యంలో నిరసన మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమ మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ కర్ణాటక వంటి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కూడా పాకిస్తాన్ పౌరుల వీసాలు రద్దుచేసి వెంటనే వారిని తిరిగి పంపించేయాలని ఉమా మహేందర్ డిమాండ్ చేశారు. లీగల్ గా ఇల్లీగల్ గా ఉన్న వారందరిని తిరిగి వారి దేశానికి పంపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వాలు చొరచూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో తెలంగాణ కర్ణాటక ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. దేశభద్రత నేపథ్యంలో కేంద్రంలోని బిజెపి సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని అన్ని రాష్ట్రాలు స్వాగతిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు అమలు చేయకపోవడం శోచనీయమని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ తీరు మార్చుకొని దేశభద్రతకు పాటుపడేలా వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాంబాగ్ డివిజన్ కార్పోరేటర్ రాఖేష్ జైస్వాల్ ,గోషామహల్ డివిజన్ కార్పోరేటర్ లాల్‌సింగ్ ,నటరాజ్ నాందారి, దేవాజోషి, వెంకటేష్‌గౌడ్ ,నరహరి, సురేందర్ ,కునాల్‌రావ్, దీపక్, అమర్‌సింగ్, గోల్కోండ జిల్లా బీజేపీనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# వీధి వ్యాపారులతో బి.ఆర్.ఎస్ నాయకుల చిట్ చాట్



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 4 మే 2025**భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మర్రిచెట్టు కూడలి నుండి మొదలుకొని శివాజినగర్ కూడలి వరకూ గల స్థానిక చిరువీధి వ్యాపారుల నందరిని మే 4 ఆదివారం రోజున ఐ.సి.ఐ.సి బ్యాంకు వద్ద ఏకీకృతం కావించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీధి వ్యాపారుల సౌకర్యార్థం వారి బ్రతుకు దెరువు కోసం చేసిన వీధి వ్యాపారుల చట్ట బద్ధత ప్రకారం అందరికీ ఐడెంటిటీ కార్డు ఇవ్వక పోగా కేవలం ఒకరిద్దరికి ఇచ్చినారనీ వాపోయారు, చట్టం విషయమై వారికి సరియైన అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పరంగా వారికి చెందాల్సిన చట్ట భద్రతతో కూడిన వారి ప్రాథమిక హక్కుల గురించి సవివరముగా తెలియ జేస్తూ చట్ట ప్రకారం వారికి సంక్రమించిన హద్దుల పరిధిలో వ్యాపారం చేసుకోవాలని కోరిన వారిలో సీతారాం ధూళిపాళ, అందె లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, గోరుకంటి విఠల్, యాలాల కిరణ్, షేక్ ఆరిఫ్, సుమనళిని, చెరుకూరి బాలాజీ, ఎస్.రేఖ, కలిల్ తది తరులు కలరు.




# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

# -ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మే 4:**మందమర్రి పట్టణంలోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో 1999 -2000 సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు తమ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ ను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మందమర్రి సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో వీరంతా కలుసుకున్నారు. ఎక్కడెక్కడో ఉన్న విద్యార్థులు తమ ఆత్మీయులను కలవడానికి ఆత్రుతగా పాఠశాలకు చేరుకున్నారు. గురువులు కూడా వారి విద్యార్థుల బాగోగులు తెలుసుకోవడానికి వారికి ఆశీస్సులు అందించడానికి పాఠశాలకు చేరుకున్నారు. గురువులకు వందనాలు తెలుపుతూ వారిని ఘనంగా సత్కరించారు. సింగరేణి పాఠశాలలో చదువుకొని 25 వసంతాలు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఘనంగా నిర్వహించారు. సింగరేణి పాఠశాల గొప్పదనాన్ని వారు చదువుకున్న నాటి స్మృతులను గుర్తు చేసుకుంటూ అందరూ ఆహ్లాదంగా ఆనందంగా గడిపారు. వీలున్న ప్రతిసారి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవాలని వారు తీర్మానం చేసుకున్నారు.

# రవాణా రంగ కార్మికులు సాహసోపేత ఉద్యమాలు నిర్మించాలి

## రవాణా కార్మికులకు శిక్షణా తరగతులు బోధించిన సీటు నేతలు

## కోటయ్య,శ్రావణ్




కార్మికుల శ్రమను బారీగా దోపిడీ చేసేందుకు వేగంగా పావులు కదుపుతున్న కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా సాహసోపేత పోరాటాలు చేసేందుకు రవాణా రంగా కార్మికులు అవగాహన పెంచుకోవాలని సీటు హైదరాబాద్ సౌత్ రవాణా రంగా ప్రధాన కార్యదర్శి ఎల్ కోటయ్య,సీటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం శ్రావణ్ కుమార్, లు సూచించారు.

నేడు గోషామహల్ జోన్ లోని చూడి బజార్ నందలి లోహియా %ఐ% అంబేద్కర్ భవన్ లో జరిగిన రవాణా రంగ కార్మికుల కు శిక్షణా తరగతులను వారు బోధించారు. కార్మికవర్గానికి కేంద్ర బీజేపీ విధానాల ద్వారా ఎదురవుతున్న సవాళ్లు అనే అంశం పై బోధించిన ఎల్ కోటయ్య సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ దేశ సంపద సృష్టి కర్తలైన కార్మికులకు అర్థం కానీ పలు రూపాల్లో శ్రమ దోపిడీ కి బీజేపీ కొనసాగిస్తున్నది చెప్పారు.దీనికి ఉదాహరణగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 8 నుండి 12 గంటలకు పనిగంటల పెంపు కు అక్కడి ప్రభుత్వాలు ఉత్తర్వులివ్వడం ఒకటని,పేర్కొన్నారు.

మే 20 వ తేదీన జాతీయ కార్మిక సమ్మె ఎందుకు ? అనే అంశం పై సీటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం శ్రావణ్ కుమార్ బోధిస్తూ, గత 3 తరాలుగా కార్మికులు పోరాడి సాధించుకు 29 చట్టాలను తొలిగించి దేశ సంపదను విచ్చలవిడిగా దోచుకుంటూ ఉన్న బడా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉండేలా మోదీ తెచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలని కోరుతూ దేశ భక్తి యుత సమ్మె కు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.



నూతన రవాణా రంగ జోన్ కమిటి ఏర్పాటు

సీటు అనుబంధ రవాణా రంగ గోషామహల్ జోన్ కమిటి అధ్యక్ష కార్యదర్శులుగా బి.సత్యనారాయణ,కార్యదర్శి ఎమ్ డి బాబా,కోశాధికారిగా ఎం.కృష్ణ,ఉపాధ్యక్షులుగా ఎం డీ రఫీక్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏం సంతోష్,, జే బాలసాయిలు,పి.లింగయ్య, సాయిలు,సహాయ కార్యదర్శులుగా కిషోర్, ఎం డి ఖాజా,సయ్యద్ అక్తర్,మహదేవ్, దిగంబర్,కార్యవర్గ సభ్యులుగా ఇస్మాయిల్,సయ్యద్ సలీం,ఎం డి మహబూబ్ ఖాన్, ఆర్.గోపాల్, వి.రమేష్,మున్నాభాయ్, ఎం డి అంజాద్ ,సలహా దారులుగా,ఎల్.కోటయ్య, కే.జంగయ్య,పి.నాగేశ్వర్ తదితర 25 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది.

# జాతీయ అవార్డు అందుకున్న జాడ క్రాంతి కుమార్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మే 4** తెలుగు సంస్కృతి సాహితి స్వచ్ఛంద సేవా సంస్థ అసోసియేటెడ్ విత్ మాచవరం హైదరాబాద్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పురస్కారాలలో భాగంగా మంచిర్యాల జిల్లా మందమర్రి ప్రాంతానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు జాడ క్రాంతి కుమార్ కి జాతీయ పురస్కారం లభించింది. పాత్రికేయ రంగంలో రాణిస్తూ ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి ప్రజలకు తెలియజేస్తూ ముందుకు వెళ్తున్న సీనియర్ పాత్రికేయుడు జాడ క్రాంతి కుమార్ కు ఉత్తమ జర్నలిస్ట్ గా మరో అత్యుత్తమ గౌరవం దక్కింది. తెలుగు సంస్కృతిక సాహితీ సేవా సంస్థలలో మాచవరం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సరస్వతి పుత్రుడు దైవజ్ఞ శర్మ ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఈ సత్కారాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా ఉత్తమ జర్నలిస్టుగా జాతీయ పురస్కారాన్ని అందుకున్న జాడ క్రాంతి కుమార్ ను పలువురు అభినందించారు.

# ఒక్క నిమిషం నిబంధన, విద్యార్థినికి శాపంగా మారిన వైనం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నీట్ పరీక్షలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ కేంద్రానికి చెందిన వైష్ణవి కి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలో వైష్ణవికి పరీక్షా కేంద్రం కేటాయించారు. మధ్యాహ్నం రెండు గంటల సమయానికి కంటే ముందుగా నిట్ పరీక్ష రాసే విద్యార్థులందరూ పరీక్షా కేంద్రంలోకి వెళ్లాల్సి ఉంది. కానీ వేములవాడకు చెందిన వైష్ణవి మూడు నిమిషాలు ఆలస్యంగా పరీక్షా కేంద్రానికి చేరుకోవడంతో అధికారులు ఆమెను పరీక్ష కేంద్రం లోనికి అనుమతించకపోవడంతో వైష్ణవి ఆమె తల్లి అధికారులను ఎంతగా ప్రాధేయపడిన, అధికారులు పరీక్షకు అనుమతించకపోవడంతో తల్లి, కూతుర్లు కన్నీరు మున్నీరైనారు. ఒక ఆడపిల్ల అని చూడకుండా, క్షమించండి అని బ్రతిమిలాడిన, అధికారులు కనికరించకపోవడంతో విషాద వదనంతో వెనుదిరిగినారు. ఈ సందర్భంగా వైష్ణవి తల్లి మాట్లాడుతూ నా మెడలో ఉన్న బంగారాన్ని అమ్మి మా కూతురును లక్షల రూపాయలు ఖర్చుపెట్టి లాంగ్ టర్మ్ కోచింగ్ ఇప్పించాను అంటూ ఆవేదన వ్యక్తం చేసింది.

# గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణకు చేసిన అన్యాయం స్పష్టంగా కనిపిస్తోంది:

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ఎస్సెల్బీసీ (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ) సొరంగ మార్గం ప్రాజెక్టును ఎలాగైనా పూర్తి చేస్తామని, నిలిచిపోయిన కందమల్ల ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మిర్యాలగూడలో ఆయన ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే అధికంగా దృష్టి సారించిందని, దీనివల్ల దక్షిణ తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఎస్సెల్బీసీ, దేవాదుల వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో గత పాలకులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా, పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టుల విషయంలోనూ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో సాగునీటి రంగం కోసం ప్రత్యేకంగా రూ.23 వేల కోట్ల రూపాయలను కేటాయించినట్లు ఆయన గుర్తుచేశారు. ఈ నిధులతో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు దక్షిణ తెలంగాణలోని ఇతర జిల్లాల సాగునీటి అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com